TIMES OF VARTHA (03-02-24)fff_times of varha main (13-2).qxd 2/3/2024 7:40 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 03 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 209 | పేజీలు 09 | వెల : 6/-

8 నుంచి అసెంబ్లీ ?

గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం

10న ఓటాన్ అకౌంట్

10 నుంచి 14 రోజులు సమావేశాలు?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ నెల 8వ తేదీ నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కానున్నట్టు అధికారికవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలోనే గవర్నర్ ప్రసంగంతో ఉభయసభలు మొదలు కా నున్నాయి. 9న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం, 10న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రభు త్వం ప్రవేశ పెట్టనుంది. 11న ఉభ య సభలకు సెలవు. 12 నుంచి బడ్జెట్ పై చర్చ. 10 నుంచి 14 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్ర భుత్వం యోచిస్తున్నట్టుగా తెలిసింది.

కిలో రూ. 29కే భారత్ రైస్

న్యూఢిల్లీ: బహిరంగ మార్కెట్లో భారీగా పెరిగిపోయిన బియ్యం ధరలను అదుపు చేసేందుకు కేంద్రం సిద్ధమయింది. 'భారత్' రైస్ పేరుతో బియ్యాన్ని విక్రయించనుంది. కిలో రూ.29 చొప్పున విక్రయించనుంది. వచ్చేవారంనుంచి విక్రయాలు ప్రారంభించనున్నట్లు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రా శుక్రవారం విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. దేశంలో బియ్యం ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలకు ఈ నిర్ణయం ఊరటనివ్వనుంది. బియ్యం ఎగుమతులపై నిషేధం విధించినప్పటికీ ధరలు 15 శాతం పెరిగాయని చోప్రా చెప్పారు. నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(నాఫెడ్), నేషనల్ కోఆపరేటివ్ కన్సూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌సిసిఎఫ్)తో పాటుగా కేంద్రీయ భండార్ రిటైల్ విక్రయ కేంద్రాల్లో ఈ బియ్యాన్ని విక్రయిస్తామని తెలిపారు.

ప్రజా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే..

ప్రజలు ఊరుకోరు!

ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ తెలంగాణ పునర్నిర్మాణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్య

పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు.. అడవిబిడ్డలను పట్టించుకోలేదు

ఇప్పుడు మోదీ, కేసీఆర్ ఒక్కటై ముందుకొస్తున్నారు

మతం పేరిట బీజేపీ, మద్యంతో బీఆర్ఎస్ గెలవాలని చూస్తున్నాయి

పార్లమెంటు ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలి

15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తాం

త్వరలోనే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తాం

ప్రియాంకా గాంధీ చేతుల మీదుగా పథకం ప్రారంభిస్తాం

200 యూనిట్ల ఉచిత విద్యుత్

హామీ కూడా త్వరలో అమల్లోకి తెస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని, త్వరలోనే కేసీఆర్ మళ్లీ సీఎం అవుతాడని కొందరు మాట్లాడుతున్నారని.. ప్రజాప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే ప్రజలు ఊరుకోబోరని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తెలంగాణను కొల్లగొట్టి విధ్వంసం చేశారని.. తాము పునర్నిర్మించే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. హామీ ఇచ్చినట్టుగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, పదిహేను రోజుల్లో కానిస్టేబుల్ నియామకాలను చేపడతామని ప్రకటించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పునర్నిర్మాణ సభ నిర్వహించింది. సీఎం రేవంత్ ఇందులో పాల్గొని మాట్లాడారు. ప్రసంగం వివరాలు ఆయన మాటల్లోనే.. "కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తెలంగాణను కొల్లగొట్టి విధ్వంస రాష్ట్రంగా మార్చారు. కేసీఆర్ తన సొంత కుటుంబ సభ్యుల కోసమే తప్ప ఏనాడూ ప్రజల కోసం ఆలోచించలేదు. మిషన్ భగీరథ పేరుతో వేల కోట్లు దోచుకున్నారు. నాడు ఇంద్రవెల్లి సాక్షిగా సమరశంఖం పూరించి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం. అందుకే అభివృద్ధి కార్యక్రమాలను ఈ ప్రాంతం నుంచే ప్రారంభిస్తున్నాం. మళ్లీ ఇదే ఇంద్రవెల్లి సాక్షిగా పార్లమెంట్ ఎన్నికలకు సమరశంఖం పూరిస్తాం. గత పదేళ్ల పాలనలో ఏనాడైనా అడవి బిడ్డల గురించి, ఇంద్రవెల్లి అమరుల కుటుంబాల గురించి ఆలోచించారా? గూడేలు, తండాలకు నిజంగా నీళ్లు ఇచ్చి ఉంటే ఇప్పుడు మేం రూ.65 కోట్లతో ఇంద్రవెల్లిలో పనులు మొదలుపెట్టాల్సి వచ్చేదా? ప్రగతిభవన్ వద్ద నాడు గద్దర్‌ను నిరీక్షించేలా చేసిన కేసీఆర్‌కు ఉసురు తగిలింది.

మోదీ దగ్గర గులాంగిరీ..

దేశంలో రెండే కూటములు ఉన్నాయి. ఒకటి ఎన్డీఏ కూటమి, రెండోది ఇండియా కూటమి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తొమ్మిది ఎంపీ సీట్లను గెలిస్తే.. కేసీఆర్ వాటిని ఢిల్లీలో తాకట్టు పెట్టి మోదీ దగ్గర గులాంగిరీ చేశారు. ఇప్పుడు మోదీ, కేడీ ఒక్కటై ముందుకొస్తున్నారు. మతం పేరిట బీజేపీ, మద్యంతో కేసీఆర్ ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించాలి. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి.

నాటి ఘటనకు క్షమాపణ చెప్తున్నా..

1981 ఏప్రిల్‌లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇంద్రవెల్లి పోరాటకారులను కాల్చి చంపి,

మిగతా 3లో..

ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుదాం

భవిష్యత్తు బిఆర్ఎస్ దే

కాంగ్రెస్ ప్రభుత్వం అసహనం అహంకారంతో పాలన

రెండు నెలల కాంగ్రెస్ పాలన విశ్వరూపం ప్రజలకు తెలిసి పోయింది

ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ 420 పథకాల వైఫల్యాలపై ప్రజల్లో చర్చ పెట్టుదాం

క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మతిభ్రమించి వ్యవహరిస్తున్నారు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలినప్పటికీ భవిష్యత్తులో విజయానికి నాంది పలుకుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన తో పాటు మాజీ మంత్రి గుంత గండ్ల జగదీశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ చైర్మన్లు వివిధ మండలాల టిఆర్ఎస్ నాయకులతో పాటు వేలాదిమంది టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో పాల్గొన్న సమికులను ఉద్దేశించి మాట్లాడుతూ మరో కొన్ని నెలల్లో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలుగా వస్తున్న ప్రజల ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు వారు నిజాయితీని చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అప్పులు చేసిందంటూ పొంకాను పొంకానులుగా ప్రచారం నిర్వహిస్తు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీల నుండి తప్పించుకోవాలని చూస్తుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాక్షేత్రంలో ఉంటి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఇంటింటా చర్చ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులన్ని కృష్ణ బోర్డు కు అప్పగించడంతో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్ లతో సహా మరో పది కాంపోనెంట్లను బోర్డు నియంత్రణలో తేవడంతో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు కింద రైతాంగం భవిష్యత్తులో భారీగా నష్ట పోనున్నదని మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ పనికట్టుకుని బి.ఆర్.ఎస్, బిజెపి ఒకటేనని పదే పదే ప్రచారం చేస్తుందని, కానీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం నాయకులు బండి సంజయ్ అరవింద్ ఈటెల రాజేందర్, రఘునందన్ రావు లాంటి నాయకులను ఓడించిందన్న విషయాన్ని కాంగ్రెస్ మరో రాదని హరీష్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అక్రమాలను దేశవ్యాప్తంగా ఎండగడుతున్న సమయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఆదానితో అలైబలై కావడంతో కాంగ్రెస్ పార్టీ ద్వందనీతికి నిదర్శనమని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రామాలయం పేరిట దేశవ్యాప్తంగా ప్రచారం చేసి హిందూ సెంటిమెంట్ తప్ప దేశ ప్రజలకు, వతకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీల ఊసు లేకుండా గెలవాలన్న అభిమాని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని ప్రజలకు వివరిస్తూ బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కరెంట్ కష్టాలు రైతులకు ప్రజలకు అప్పుడే కనిపిస్తున్నాయని, రైతులకు నాణ్యత ప్రమాణాలేని 12 గట్ల విద్యుత్ సరఫరాతో మోటార్లు కాలిపోతున్నాయని, ప్రజలు రానున్న రోజులలో విద్యుత్ కోతలతో కష్టాలను చవిచూడాల్సి వస్తుందని వివరించారు. అంతేగాక వృద్ధులకు,

మిగతా 3లో..

ప్రాజెక్టులు అప్పగించం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణానదీపై ఉన్న శ్రీశైలం ,నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కృష్ణానదీయాజమాన్యబోర్డుకు అప్పగించేది లేదని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ స్పష్టం చేసింది. శుక్రవారం జలసౌధలో నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా తొలుత మీడియాతో మాట్లాడారు. కృష్ణానదీ జలాలకు సబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలను తెలియజేస్తూ గత నెల 27న కేంద్రజల్‌శక్తి శాఖకు రాసిన లేఖకు మాత్రమే కట్టుబడి ఉన్నట్టు తెలిపారు. అందులో ఇప్పటికీ ప్రభుత్వవైఖరిలో ఎటువంటి మార్పులేదన్నారు. నదీజలాల్లో తెలంగాణకు సగం నీటి వాటా రావాల్సిందే అని స్పష్టం చేశారు. నీటినిర్వహణలో ఆపరేషన్ ప్రోటోకాల్‌పై నిర్ణయం జరగాలని ఆ నిర్ణయం తెలంగాణ రాష్ట్రానికి ఆమోదయోగ్యంగా ఉన్నప్పుడే శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించే అంశాలను పరిశీలిస్తామని తెలిపారు. గురువారరం కృష్ణాబోర్డు చైర్మన్ అధ్యక్షతన జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ ఇఎన్‌సి అంగీకరించడాన్ని ప్రశ్నించగా ఆ విషయం ఇఎన్‌సి మురళీధర్ వెల్లడిస్తార ని నీటిపారుదల కార్యదర్శి రాహుల్ బొజ్జా పేర్కొన్నారు. అనంతరం అ క్కడి నుంచి రాహుల్ బొజ్జా వెళ్లిపోయారు. తర్వాత ఎలక్ట్రానిక్ మీ డియా ఉన్న హాల్‌లో రాహుల్ బొజ్జా లేకుండా ఇఎన్‌సి మురళీధర్ ప్ర త్యేకంగా మళ్లీ మీడియాతో మాట్లాడారు. కృష్ణానదీజలాల్లో ఉమ్మడి ఏ పికి కేటాయించిన 810టిఎంసీలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 34శాతంగా 299టిఎంసీలు , ఏపికి 66శాతంగా 511టిఎంసీలు వినియోగించుకునేలా గతంలో జరిగిన ఒప్పందాన్నే ఇకపై కూడా కొనసాగిస్తామని ఇఎన్‌సి మురళీధర్ తెలిపారు. ఈ ప్రకారమే నీటిపంపిణీని కృష్ణాబోర్డు పర్యవేక్షిస్తుందని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం కృష్ణానదీజలాల్లో 50బీ50 నిస్పత్తిలో వాటా కావాలని కోరుతోందని కొత్త ట్రిబ్యునల్‌లో నీటి కేటాయింపులు జరిగి, ఏదో ఒకనాటికి అది అమలు కాకపోతుందా

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

గ్రామ పంచాయతీ పాలకవర్గానికి వీడ్కోలు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామ సర్పంచ్ కోర్వ గంగాధర్, పాలకవర్గానికి వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కోర్వ గంగాధర్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను గ్రామస్తులు,అధికారులు, పంచాయతీ సిబ్బంది పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కోర్వ గంగాధర్ ని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.దొడ్ల రవిందర్ రెడ్డి మాట్లా డుతూ.గత ఐదు సంవత్సరాలుగా గ్రామానికి,గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని,గ్రామ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారిణి ఆసియా,పంచాయతీ కార్యదర్శి,మాజీ సర్పంచ్ గంగాధర్, ఎంపిటీసీ,గ్రామపెద్దలు,నాయకులు మహేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,నరేష్,పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలించిన తహసిల్దార్ యాదగిరి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తుంగతుర్తి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో యాదగిరిరెడ్డి తన సిబ్బందితో కలిసి ఈవీఎంలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డి టి హరిచంద్ర ప్రసాద్ ఆర్ ఐ రవీందర్ రెడ్డి మహమ్మద్ అలీ కంప్యూటర్ ఆపరేటర్లు వినోద్ రెడ్డి మహేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ షాలినీ జాదవ్ యొక్క సోషల్ యాక్టివిజం జర్నీ

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

అంకితభావం కలిగిన సామాజిక కార్యకర్త అయిన షాలినీ జాదవ్ 2015లో సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్‌పర్సన్‌గా తన ప్రభావవంతమైన ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న ఆమె సానుకూల మార్పుకు చోదక శక్తిగా నిలిచారు. తమిళనాడు యూనివర్శిటీ నుండి సోషల్ యాక్టివిజంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పట్టా పొందిన శాలిని, వికారాబాద్ జిల్లా తాండూరు ప్రోగ్రెసివ్ హైస్కూల్ (2008-2013)లో అధ్యాపకురాలిగా విద్యార్థులకు బోధించింది. అత్యంత పేదరికంలో ఉన్న ప్రాంతాల్లోని మహిళల జీవితాలను ఉద్ధరించడం, వారి హక్కులను సాధించడం మరియు మెరుగైన భవిష్యత్తు వైపు వారిని నడిపించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.షాలిని జాదవ్ యొక్క ప్రభావవంతమైన సామాజిక సహకారం ఆమె సామాజిక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. 2015లో ప్రయాణం, షాలినీ జాదవ్, ప్రస్తుతం నేషనల్ వైస్ సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ అధ్యక్షుడు హక్కుల సంఘం, అంకితభావంతో ఉంది. ఆమె సానుకూల సమాజం కోసం వాదిస్తారు. పరివర్తన బ్యాచిలర్ తో సామాజిక క్రియాశీలతలో కళలు, షాలిని నిబద్ధత ఆమెను మించినది. విద్యావేత్తగా ఆమె న్యాయం చేసింది. రక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో అణగారిన మహిళల హక్కులు సంఘాలు, వాటిని ప్రేరేపించడం మెరుగైన జీవితాన్ని రూపొందించుకోండని తెలిపారు.

కార్పొరేటు కంపెనీలకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం

ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముత్తన్న, సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. ముత్తన్న, ఎం. సుధాకర్ విమర్శించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని శ్రామిక భవన్, కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ముత్తెన్న ఎం. సుధాకర్ మాట్లాడుతూ.మోడీ ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంబిస్తుందన్నారు. నిన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో ప్రభుత్వానికి ఆదాయం పెరిగినా, ప్రజల కోసం ఆయా రంగాలకు కేటాయింపులు తగ్గించిందని ఆరోపించారు. ముఖ్యంగా కార్మిక వర్గానికి, రైతాంగానికి, మహిళలకు, విద్యార్థులకు అతి తక్కువ కేటాయింపులు చేశారన్నారు. గత సంవత్సరం కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. పెరిగిన ఆదాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాయితీల రూపంలో లక్షల కోట్ల రూపాయలను అప్పగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ ప్రజల్ని మభ్యపరచడానికి మోడీ ప్రభుత్వఅవలంబిస్తున్న మతతత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కు పిలుపునిచ్చాయన్నారు. జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు ఈ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్, జిల్లా నాయకులు డి. కిషన్, బి. మురళి, టి. విటల్, డి. కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు యూనియన్లకు లేఖ

దేశ ఇంధన భద్రత కోసం సమ్మెను వాయిదా వేయండి

సిఐఎల్ ఛైర్మన్ పిఎం ప్రసాద్ విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ ఇంధన భద్రత కోసం ఫిబ్రవరి 16న నిర్వహించూ సమ్మెను వాయిదా వేయాలని కోలిండియా లిమిటెడ్ (సిఐఎల్) చైర్మన్ పిఎం ప్రసాద్ నాలుగు కార్మిక సంఘాలను విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం హెచ్ఎంఎస్ కు చెందిన హర్భజన్ సింగ్ సిద్ధూ, నాథూలాల్ పాండే, ఐఎన్‌టియుసి కి చెందిన అనూప్ సింగ్, ఎస్క్యూ జమా, సిఐటియు కి చెందిన డిడి రామనందన్, జికె శ్రీవాస్తవ, ఏఐటియుసి కి చెందిన రామేంద్ర కుమార్, సిజె జోసెఫ్ లను వేర్వేరుగా లేఖ ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి 16న ప్రతిపాదిత సమ్మెను వాయిదా వేయాలని కోరుతూ కంపెనీ అభివృద్ధి, దేశంలోని ఇంధన భద్రతను లేఖలో ఉదహరించారు. అఖిల భారత పారిశ్రామిక,ప్రాంతీయ సమ్మె, గ్రామీణ బంద్‌కు మద్దతుగా జాతీయ ఫెడరేషన్‌కు సంఘీభావంగా, ప్రధానంగా విధానపరమైన అంశాలు, ప్రత్యక్ష సంబంధం లేని 13 అంశాల డిమాండ్లపై బొగ్గు రంగంలో సమ్మెను ప్రతిపాదించినట్లు తెలిపారు. కోలిండియా లిమిటెడ్ స్థాపించబడిన నాటి నుండి ద్వైపాక్షిక చర్చలతో ఎల్లప్పుడూ సామరస్యపూర్వకమైన పారిశ్రామిక సంబంధాలను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఇందులో పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. కార్మిక సంఘాల మద్దతుతో, కోలిండియా యాజమాన్యం తన ఉద్యోగుల కోసం 11వ వేజ్ బోర్డ్ ను చర్చల ద్వారా అత్యుత్తమ పరిష్కారాన్ని సాధించగలిగిందని గుర్తు చేశారు. కోలిండియాకు సంబంధించి లేవనెత్తిన నిర్దిష్ట సమస్యలు జాయింట్ ఫోరమ్ పరిధిలో ఉంటాయని, అవి చర్చల ద్వారా పరిష్కరించ బడతాయన్నారు. అన్ని రంగాలలో పరస్పర సహకారం దృష్ట్యా ఫిబ్రవరి 16 ప్రతిపాదిత సమ్మెను వాయిదా వేయవచ్చునని కోరారు. కోలిండియా, దాని అనుబంధ సంస్థలు 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి గరిష్టంగా 1 బిలియన్ టన్నుల ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న తరుణంలో, ప్రతిపాదిత సమ్మె పిలుపు లక్ష్యాన్ని చేరుకోవడంలో తీవ్ర ఆటంకం కలిగిస్తుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో కోలిండియా, దాని అనుబంధ సంస్థలు 780 మిలియన్ టన్నుల లక్ష్య ఉత్పత్తిని సాధించడానికి ప్రయ త్నిస్తున్నాయని, ఈ సమయంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే కంపెనీ వృద్ధికి ప్రతికూలంగా ఉండటంతో పాటు దేశ ఇంధన భద్రతను ఆటంకం కలిగిస్తుందని వివరించారు. కోలిండియా, దాని అనుబంధ సంస్థలు సమర్థవంతంగా పని చేయడం, దేశ ఇంధన అవసరాలను తీర్చడం కోసం సమ్మె పిలుపును పునఃపరిశీలించాలని కోరారు.

గ్రామ ప్రజలకు సేవలు చేసే అదృష్టం

టైమ్స్ అఫ్ వార్త - మెందోరా

చాకిరియల్ గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల లింగు దేవన్న ఐదు సంవత్సరంలో గ్రామ పరిపాలన విభాగంలో గ్రామ ప్రజలకు సేవలు చేసే అదృష్టం ఎంతో సంతోషంగా పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీ భవనం మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామ పంచాయతీ భవనం సిసి రోడ్లు డ్రైనేజీ పార్క్ డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక సామాజిక సేవా రంగాలలో ప్రజలతో చేతులు కలుపుతూ అందరి సహకారంతో ఆదరణ పొందుచు స్త్రీ పురుషులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరూ స్త్రీ పురుషులు యువత ప్రోత్సాహంతో సహకరించినారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం గ్రామానికి రాసి సీడ్స్ కంపెనీ యాజమాన్యం వారిచే ప్రత్యేకంగా ఫిల్టర్ వాటర్ ఎలాంటి రుసుము లేకుండా ప్రజల ఆరోగ్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ సహకారంతో దసరా దీపావళి దుర్గ మాత ఉత్సవాలు వినాయక నవరాత్రులు ఘనంగా జరుపుకున్నాం ప్రభుత్వ అధికారులు ప్రజలు ఎంతగానో సహకరించినారు జీవితంలో మరువలేనిది వృద్ధులకు మరియు వికలాంగులకు విడోలకు పెన్షన్‌లు గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు కలిసికట్టుగా సహకరించుటలో సందేహం లేదు..

పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహిస్తున్నాం

ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాలీబాల్, క్రికెట్ కిట్లను అందించాం

పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికితీసేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుందని, ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని గ్రామీణ క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందించడం జరిగిందని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరిలో పీఎస్ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పేరిట పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దయాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడాలపై మక్కువ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీద అభిమానంతో క్రీడలను ప్రోత్సాహించాలనే సద్దుదేశ్యంతో పోటీలకు శ్రీకారం చుట్టిన ఏనుగు మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి కూడా తనవంతు క్రీడాకారులకు సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తి చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నేడు ఆటోనగర్ ఏరియా ప్రాంతంలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆటో నగర్ ఏఈ దిలీప్ తెలిపారు. నేడు11 కె.వి ఫీడర్లలో ఎల్ సి ఏర్పాటు కోసం 33/11 కె.వి ఆటోనగర్ ఎస్ఎస్ నుండి మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు 11 కె.వి సౌత్ అండ్ పార్క్ ఫీడర్ లో మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. దీని ప్రభావంతో సెంట్రల్ బ్యాంక్ కాలనీ, సూర్యోదయ కాలనీ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం11 కె.వి విష్ణు థియేటర్ ఫీడర్ 33/11 కె.వి ప్రశాంత్ నగర్ ఎస్ఎస్ నుండి ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమ్మత్తుల కారణంగా ప్రశాంత్ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌లోకి గడల!

టైమ్స్ అఫ్ వార్త -ఖమ్మం

ఖమ్మం,సికింద్రాబాద్ నుంచి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు గతంలో కొత్తగూడెం టికెట్ ఆశించిన మాజీ డీహెచ్ టికెట్ హామీ ఇచ్చి,చివరి నిమిషంలో వనమాకు ఇచ్చిన కేసీఆర్ మన స్తాపానికి గురయిన గడల ప్రస్తుతం లాంగ్ లీవ్‌లో ఉన్న డాక్టర్.పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మాజీ డైరెక్టర్, డాక్టర్ గడల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ వైపు చూసున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీకి ఆయన సిద్ధమయ్యారు.ఖమ్మం, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలలో ఏదో ఒక టికెట్‌ను ఆయన ఆశిస్తున్నారు.ఆయన తరఫున ఈ రెండు సీట్లకు శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 60 స్థానాల్లో కొత్త కాంగ్రెస్ నిలబెట్టింది.రాజకీయాలపై ఆసక్తి ఉన్న,ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న విద్య వంతులకు టికెట్లు ఇచ్చి ప్రోత్సాహించింది.52 మంది కొత్త వారు ఎమ్మెల్యేలుగా ఎన్నిక య్యారు.ఈ నేపథ్యంలోనే ప్రజాసేవ, రాజకీయాలపై ఆసక్తి ఉన్న డాక్టర్ గడల శ్రీని వాసరావు కాంగ్రెస్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ప్రజారోగ్య సంచాల కులుగా శ్రీని వాసరావు కరోనా సమయంలో తన పనితీరుతో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

తుంగతుర్తి మండల కేంద్రానికి నూతన ఎస్సైగా వై ఏడుకొండలు బాధ్యతలు

అసాంఘిక శక్తులకు చట్టమైన చర్యలు తప్పవులి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సై ఏడుకొండలు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విలేకరులు శాలువాతో సన్మానించారు. తదనంతరం సమావేశంలో మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా చదువులో రాణించాలన్నారు. అన్ని గ్రామాల ప్రజలు శాంతియుతంగా ఉండాలని ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడరాదని, పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. మత్తు పానీయాలు అమ్మిన సేవించిన వారిపై చర్యలు తప్పమన్నారు. బైకులపై త్రిబుల్ రైడింగ్ చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఏ గ్రామంలోనైనా కొత్త వ్యక్తులు తిరిగినట్లు కనిపిస్తే ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు అకస్మాత్తుగా పోలీసు యంత్రాంగాన్ని కి తెలియపరచడానికి 100 కాల్ ఫోన్ చేయవచ్చునన్నారు. మహిళలు షీ టీం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి సుభాష్, పోతురాజు వెంకన్న ఎనగందుల అశోక్ జలగం అంజి, అక్కినపల్లి రాములు, అబ్బగాని వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల విద్యార్థులు, హాజరును పరిశీలించారు. నమోదులు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు బోధన అందించాలన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుదాం

(మొదటి పేజీ తరువాయి)..

వికలాంగులకు సకాలంలో పింఛన్ చెల్లించాలని, రైతులకు చెల్లిస్తామని ఇచ్చిన బోనస్ హామీని నెరవేర్చాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

అధికార అహంకారంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మైండ్ బ్లాక్ వివరిస్తున్నారు : జగదీశ్వర్ రెడ్డి

ఈ సభలో పాల్గొన్న మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మతిభ్రమించి వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. చరిత్రలో ఎందరో గొప్ప రాజకీయ నాయకులు వచ్చారని, వారు ప్రజల హృదయాల నుండి తొలగిపోలేదని గుర్తు చేశారు. నాయకుల మంచితనం ప్రజలతో వ్యవహరిస్తున్న తీరు, ఓపిక నాయకుల భవిష్యత్తును తిరగరాస్తుందని మాజీ మంత్రి గుర్తు చేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడని, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించినారని, రెండు సార్లు, మంత్రిగా విధులు నిర్వహించిన ఆయన మైండ్ బ్లాక్ ఆఐ గొప్పలు చెప్పుకునే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన ఇంచార్జుగా వ్యవరిస్తున్న భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ అభివృద్ధి కోసం ఆయని చేసిన అభివృద్ధి ఏంటో, అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం ఆయన పాటుపడిన అభివృద్ధి పనులు ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రజల హృదయాలలో నాయకులు మంచితనం తో ఆకట్టుకుంటే అటువంటి నాయకులకు భవిష్యత్తు ఉంటుందని జగదీష్ రెడ్డి తెలిపారు. ఎక్కడికిపోయినా నాయకుల వెంట కేడర్ ఉండాలని ఆయన గుర్తు చేశారు.

తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన 14 సంవత్సరాల వనవాసాన్ని వదిలి ఇంటిపార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరినానని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న పొరపాట్లను పార్లమెంటు ఎన్నికల్లో చేయరరాదని జగదీశ్వర్ రెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో వివిధ మండలా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు వేలాదిగా తరలివచ్చి సమావేశాన్ని గులాబిమయం చేశారు ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంగా జరిగిన పొరపాట్లను ఇది చూపారు..

ప్రజలు ఊరుకోరు!

(మొదటి పేజీ తరువాయి)..

ఇప్పుడు నివాళులు అర్పిస్తున్నారంటూ కొందరు ఆరోపిస్తున్నారు. నాటి సీమాంధ్ర పాలకుల కారణంగా ఆ ఘటన జరిగింది. దానిపట్ల నేను క్షమాపణ చెప్తున్నాను. ఆదివాసీలను గుండెల్లో పెట్టి చూసుకుంటాం.." అని రేవంత్ పేర్కొన్నారు.

ధరణితో కోల్పోయిన భూములను అప్పగిస్తాం: భట్టి

అటవీప్రాంతాల్లోని గిరిజనులకు నీటి వనరులను అందుబాటులోకి తెస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క చెప్పారు. ధరణి ద్వారా కోల్పోయిన భూములను గోండు గిరిజనులకు తిరిగి అప్పగిస్తామని ప్రకటించారు. సీఎం కార్యక్రమాల్లో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, ప్రేమ్‌సాగర్‌రావు, వినోద్, వివేక్, సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, వీహెచ్, మల్లురవి, మధుయాష్కీ తదితరులు పాల్గొన్నారు.

నాగోబాకు పూజలు చేసి.. మహిళలతో భేటీ..

ఇంద్రవెల్లి పర్యటన సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్, మంత్రులు, నేతలు నివాళి అర్పించారు. అమరవీరుల కుటుంబాలకు ఇళ్లస్థలాల పట్టాలు అందజేశారు. ఇక్కడి కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయాన్ని సందర్శించి.. ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన మెప్మా, వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా నాగోబా దర్బార్ హాల్‌లో మహిళా స్వయం సహాయక సంఘాలతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వ బడుల్లోని విద్యార్థుల స్కూల్ యూనిఫారాలు కుట్టే అవకాశాన్ని మహిళా సంఘాలకు ఇస్తామని హామీ ఇచ్చారు.

ప్రజా సేవచేయడం నా అదృష్టం



సన్మానసభలో మహిళ సర్పంచ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

దుర్గనగర్ కిందితాండా గ్రామ ప్రజలు, విడిసి, శుక్రవారం గ్రామ మహిళ సర్పంచ్ బాదావత్ పద్మారాంసింగ్ , 5 సం ల పదవికాలం ద్విజయంగా ముగియటముతో, ఆమెకు సన్మాన సభ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసి, పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భనుగా సర్పంచ్ మాట్లాడుతూ, దుర్గానగర్ కిందితాండా గ్రామ సర్పంచుగా, ప్రజల ఆశీర్వాదముచేత ఎన్నుకోబడి,గ్రామానికి, గ్రామప్రజలకు సేవచేయడం అదృష్టంగా బావిస్తున్నానని అన్నారు. వార్డు మెంబర్స్, విడిసి, ప్రజల సహకారముతో 5 సంవత్సరాలు సర్పంచిగా కొనసాగానని అన్నారు. అలాగే విడిసి, గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మాగ్రామ సర్పంచ్ 5 సంవత్సరాలు గ్రామాన్ని, ప్రజలను, స్వంతకుటుంబంలాగ చూసి, అందరి తో చిన్నా,పెద్ద అని చూడకుండా అందరిని కలుపుకొని,పదవిలో కొనసాగారని అన్నారు.ఈమె కాలంలోనే డంపింగ్ యాడ్ నిర్మానము,గ్రామంలో సిసి రోడ్లు, మంచినీటి వసతులు, హరిత హారం లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రభుత్వము నుండి నిధుల మంజూరులో జాప్యం జరిగిన,తమ స్వంత నిధులతో పనులు పూర్తి చేశారన్నారు. కార్యక్రమ ములో ఉపసర్పంచ్ తో పాటు,బారాస గ్రామాశాఖ అధ్యక్షులు బారోత్ పిర్సింగ్,వార్డు మెంబర్లు, విడిసి, కుకుసోత్ రవి , రాటోడ్ దశరత్, రాటోడ్ నూర్సింగ్, బాధావత్ చందర్, బారొత్ రాం చంధర్, విస్లావత్ జై సింగ్ రామావత్ సేవిసింగ్, రాటోడ్ సురేష్, కున్ సొత్పుధర్, బారోత్ పరు శురామ్,గ్రామపెద్దలు, ప్రజలు,పంచాయతి సిబ్బంది, గ్రామ యువకులు, పాల్గొన్నారు.

గవర్నర్‌కు శుభలేఖను అందజేసిన పొంగులేటి దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

గవర్నర్ తమిళిసై ని రాజ్ భవన్లోని ఆమె నివాసంలో కలిసి తన తమ్ముడు పొంగు లేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు ఆహ్వానించారు. వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించాలని కోరారు.

సెమినార్ కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త -ఖమ్మం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీల్లో అప్లికేషన్స్ ఆఫ్ స్టాటిటిక్స్ అండ్ మాథమేటిక్స్ పై చేపట్టే సెమినార్ కు సంబంధించి కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఆర్సీఓ ప్రత్యూష, చైర్మన్ డా. బి. ఝాన్సీ రాణి, సెమినార్ డైరెక్టర్ కె. కల్పన, కన్వీనర్ డా. జె. మంజుల తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ మండల సర్పంచ్‌లకు ఘనంగా వీడ్కోలు సభ

టైమ్స్ ఆఫ్ వార్త - తల్లాడ

తల్లాడ మండలంలో గ్రామ సర్పంచుల పదవీకాలం జనవరి 31వ తేదీతో పూర్తయింది. ఈ సందర్భంగా తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్పంచులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. తల్లాడ మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలోని సర్పంచులను, ఎంపీటీసీలను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఐదేళ్లపాటు గ్రామపంచాయతీలకు చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరం ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ ప్రభాకర్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తల్లాడ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం కోటారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భారత గ్రామీణ బంద్ తో మోడీ గద్దె దిగడం ఖాయం

16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత గ్రామీణ బంద్ తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గద్దె దిగడం ఖాయం అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఒకవైపు కార్మికుల హక్కులను చట్టాలను తుంగలోకి తొక్కుతూ మరోవైపు రైతులను వ్యవసాయ కార్మికులను వ్యతిరేక చట్టాలను రూపొందిస్తూ ప్రజా వ్యతిరేక పాలనను అవలంబిస్తున్న నరేంద్ర మోడీని గద్దె దింపేందుకు కార్మికులు కర్షకులు ఐక్యంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంధును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మతం అనే మత్తుమందు చల్లి నరేంద్ర మోడీ పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం అమలు కోసం కార్మికులకు సామాజిక భద్రత కోసం అదేవిధంగా రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు కలిసి విజయవంతం చేయాలని కోరారు. గతంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీకి బుద్ధి చెప్పే లాగా రైతులందరూ ఐక్యంగా ఉద్యమించి మోడీ మెడలు వంచిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకొని జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను దొంగలకు తొక్కి బిజెపి ప్రభుత్వానికి గద్దె దింపితినే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎంతోమంది కార్మికులు ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానం కూడా బిజెపి సర్కార్ కాలరాయాలని చూస్తుందని, భవిష్యత్తులో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేసేందుకు సిఐటియు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాయక్ వాడి శ్రీనివాస్, కటారి రాములు, కృష్ణా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బిసి కుల గణన చేపట్టడం హర్షనీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో త్వరలో బిసి కుల గణన చేపడుతామని ప్రకటించడం ఎంతో హర్షనియమని బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెంటనే బిసి కుల గణన ప్రక్రియకై త్వరగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి, బిల్లు ఆమోదించాలని కోరారు. అదేవిధంగా చట్టసభలో బిసి రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 8,9 తేదీలలో సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి తరిగొప్పుల రవి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్, ముఖ్య సలహాదారుడు బేర వేణుగోపాల్, కార్యదర్శులు దేవరపల్లి ప్రభాకర్, పోలు సంపత్, మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, మహారాజ్ సంపత్, నాయకులు బొలిశెట్టి రాజన్న, యోగానంద రావు, వెంకటేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పదవిలేకున్నా ప్రాలకు సేవచేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ..

సన్మాన కార్యక్రమములో సర్పంచ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల గంగరమంద సర్పంచ్ అనుగు గంగాధర్ సర్పంచ్ యొక్క 5 సంవత్సర్ల పదవి కాలం ముగియటముతో,ఆయనను గ్రామ ప్రజలు,విడిసి,శుక్రవారం షాలువాలు వేసి పూలమాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు సేవచేయాలంటే పదవి అవసరం లేదని,గ్రామానికి మంచి చేయాలని కోరికయుంటే చాలని అన్నారు. అలాగే గ్రామంలో మంచినీటి వసతి,వైకుంఠదామ నిర్మాణము,సిసి రోడ్లు లాంటి పనులలో, ప్రభుత్వము నుండి నిధులు జాప్యం జరిగిన స్వంత నిధులతో పనులు కొన సాగించానన్నారు. ఈ పనులన్నీ గ్రామ ప్రజల,విడిసి సహకారముతో జరిపించానన్నారు. కార్యక్రమములో గంగరమంద బారాసా గ్రామశాఖ అధ్యక్షులు ఎంఎ ప్రసాద్ యువ నాయకులు అనుగు నీరజ్. కరిపె రాజు విడిసి సభ్యులు,గ్రామపెద్దలు యువకులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లించని దుఖానాలు జప్తు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ఆస్తి పన్ను చెల్లించని వ్యాపార సముదాయములను శుక్రవారం జప్తు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్ పేర్కొన్నారు.బకాయి వున్న 11దుకాణ సముదాయముల షటర్‌లకు తాళాలు వేసినట్లు తెలిపారు. ఆస్తి పన్ను చెల్లించని బకాయిదారులు ఆస్తి పన్నును వెంటనే పురపాలక సంఘంలో,మీ సేవ కేంద్రాలలో చెల్లించి రసీదు పొందాలని సూచించారు. లేని పక్షంలో ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

అవినీతి రహితంగా అభివృద్ధే ధ్యేయంగా పదవీ విరమణ పూర్తి

గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన సుద్ధపల్లి గ్రామ యువజన సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి పదవి విరమణ పూర్తి చేసినంతవరకు ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా సొంత ఖర్చులను వెచ్చించి అభివృద్ధినే ధ్యేయంగా అంకితభావంతో పనిచేసే పదవీ విరమణ పొందిన సుద్ధపల్లి గ్రామ సర్పంచ్ రూపా సతీష్ రెడ్డిని గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రశంసలతో ముంచెత్తారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేసి గ్రామానికి ఎన్నో సేవలందించి, పదవి పూర్తి అయిన సందర్భంగా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామ సర్పంచ్ రూప,సతీష్ రెడ్డి లను గ్రామ ఉపసర్పంచ్ గంగారాం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సుద్ధపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన నాయకులు క్రాంతి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.గ్రామంలో ఒక్క రూపాయి అవినీతి చేయకుండా అభివృద్ధి వైపు గ్రామాన్ని తీసుకెళ్లి తన సొంత డబ్బులతో పనులు చేయించిన సర్పంచ్ ఇంకా భవి ష్యత్తులో మంచి పదవిలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరు కుంటు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి నాగరాజు, ఎంపీటీసీ ఎంబడి సంతోషం,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన నాయకులు క్రాంతి, వినోద్ రెడ్డి, మహేందర్,అరవింద్ గౌడ్,రాకేష్,యువజన పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

సింగరేణి అభివృద్ధికై సహకరించాలి

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన లక్ష్య సాధన కోసం రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తున్న కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలని, ఇదే స్ఫూర్తితో కార్మికులంతా సింగరేణి అభివృద్ధికై సహకరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్య దర్శి, కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్య నారాయణ కోరారు. ఏరియా లోని కేకే 5 గనిలో పదోన్నతి పొందిన కార్మికులకు పదోన్నతి పత్రాలు అందజేయు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ముందుగా పదోన్నతి పొందిన కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణిలో ఉ ద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలని, కొంతమంది కార్మికులు చాలా రోజుల నుండి విధులకు రావడంలేదని, అలాంటి కార్మికుల విధానాల వలన వారు, వారి కుటుంబ సభ్యులు చాలా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి కార్మికులు ఇప్పటికైనా వారి ఆర్థిక ఇబ్బందిని గుర్తించి, విధులకు రావాలని కోరారు. విధులకు రావ డానికి సిద్ధంగా ఉన్న కార్మికులకు ఉద్యోగం చేసుకునే విధంగా సహాయం చేయడానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అనంతరం 2022-23 సంవత్స రంలో ఉత్తమ సింగరేణి కార్మికుడిగా ఎన్నికై కొత్తగూడెంలో జరిగిన గణతంత్ర వేడుకలలో సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ చేతు ల మీదుగా సన్మానించబడిన కేకే 5 గని ఎస్డిఎ ల్ ఆపరేటర్ జెస్సీ రాజు కు, అదేవిధంగా జనవరిలో జరిగిన కోలిండియా హాకీ టోర్న మెంట్లో సింగరేణి గోల్డ్ మెడల్ సాధించగా, హాకీ జట్టు క్రీడాకారులైన కేకే 5 గనికి చెందిన కార్మికులు శివ, క్రాంతి లను ఏఐటీయూసి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ ఏరియా నాయకులు వెల్ది ప్రభాకర్, నాగేశ్వర్ నాయక్, బ్రాంచ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గోవిందుల రమేష్, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి ప్రేంలాల్, నాయకులు సట్ట కొండయ్య, గుమ్మడి సంపత్, మారం రాజు, రాజేందర్ నాయక్, జవ్వాజి శ్రీనివాస్, రాంబాబు, భగవాన్ రెడ్డి, పంగ చంద్రశేఖర్, తిరుపతి, గట్టయ్య, బానయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సరఫరా లో కలుషితానికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలి

వాటర్ ఫిల్టర్ బెడ్ ను పరిశీలించిన నగర మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరానికి సరఫరాగు నీటిలో ఎటువంటి కలషితం కాకుండా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులకు నగర మేయర్ దండు నీతూ కిరణ్ చేశారు. నిజామాబాద్ నగరానికి త్రాగు నీరు సరఫరా చేసే అలీసాగర్ ఫిల్టర్ బెడ్ లో నీటి శు ద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగు నీరు సరఫరా జరగాలని, ఎక్కడ నీటి కలుషితానికి ఆస్కారం లేకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా అక్కడ జరుగుతున్న నీటి శుద్ధిని పరిశీలించి శుద్ధమైన త్రాగునీటిని స్వయంగా త్రాగి పరిశీలించారు. నగరానికి అధిక మొత్తములో నీటిని సరఫరా చేసే అలీసాగర్ ఫిల్టర్ బెడ్ లో జరిగే నీటి శుద్ధి ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ఆనంద్ సాగర్, అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచుల పదవీకాలం బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామాల్లో సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో పాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేంతవరకు ప్రత్యేక అధికారుల పాలనలోనే గ్రామ పంచాయతీలు కొనసాగనున్నాయి. ఈమేరకు ఎడపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీలు శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఎడపల్లి, వడ్డేపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, అంబం (వై), జానకంపేట్ కు తహసీల్దార్ మోతీసింగ్, ఎఆర్ పి క్యాంప్, ధర్మారం గ్రామాలకు ఎంపీడీఓ కార్యాలయం సుపరిండెంట్ చంద్రశేఖర్, బాపునగర్, మంగల్పాహాడ్ గ్రామాలకు సందీప్, బ్రహ్మణపల్లి కి ఎంపీడీఓ గోపాల కృష్ణ, దుబ్బతండా ఎంఈఓ రామారావు, జైతపూర్, జమ్లం గ్రామాలకు వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్, కుర్ణపల్లి, ఠాణాకలాన్ గ్రామాలకు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ గబ్బర్ సింగ్, నెహ్రూనగర్ పోచారం గ్రామాలకు పిఆర్ఏఈ లిఖిత, ఎమ్మెస్సిఫారంకు ఇరిగేషన్ ఏఈ రాజ్యలక్ష్మిలను నియమించారు. ఈమేరకు శుక్రవారం వారు బాధ్యతలు చేపట్టారు.

సింగరేణి ప్రగతికై ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలి

కేకే 5 గని మేనేజర్ భూశంకరయ్య యాక్టింగ్ పదోన్నతి పత్రాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి ప్రగతి కొరకు అధిక ఉత్పత్తే లక్ష్యంగా ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని సింగరేణి ఏరియా కేకే 5 గని మేనేజర్ భూ శంకరయ్య తెలిపారు. శుక్రవారం గనిలో పనిచేస్తున్న 94మందికి జనరల్ మజ్దూర్ లతో పాటు 8 మందికి ట్రామర్లుగా, ఇద్దరికి కోల్ కట్టర్, ముగ్గురికి హాలర్ ఆపరేటర్లు, ఒకరికి మేషన్, ఒకరికి టబ్ రిపేర్ మేస్త్రి లుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో వివిధ విధుల్లో పనిచేస్తూ, ప్రతిరోజు యాక్టింగ్‌లు నమోదు చేసుకునే ప్రతి ఉద్యోగికి యాక్టింగ్ ల ప్రాతిపదికన యాజమాన్యం పదోన్నతి కల్పిస్తుందని తెలిపారు. ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలను ఉద్యోగులు పొందుతున్నార న్నారు. విద్యార్హతలు ఉన్నవారు కొంచెం కష్టపడి పని చేస్తే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు సింగరేణిలో అధికంగా ఉ న్నాయని తెలిపారు. గతంలో పదోన్నతులు లభించాలంటే 10 సంవత్సరాల పైగా సమయం పట్టేదని, ప్రస్తుతం ఒకే సంవత్సరంలో 190మస్టర్లు పూర్తి చేస్తే పదోన్నతి లభిస్తుందన్నారు. కార్మికులు ప్రధానంగా ప్రతిరోజు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, పనిచేయడం వలన ఎలాంటి ప్రమాదాలు జరగవని తెలిపారు. ప్రమాద రహిత ఉ త్పత్తికి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, క్రమశిక్షణతో పని చేస్తే, ప్రమాదాలు లేని సంస్థగా సింగరేణి నిలుస్తూ, ఇతర సంస్థలకు ఆదర్శప్రాయం అవుతుందన్నారు. రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడూ అనే నినాదాన్ని ఎవరు విస్మరించవద్దని తెలిపారు. కేకే 5గని జనవరి నెలలో 108శాతం ఉత్పత్తిని సాధించిందని, దీనికి సహకరించిన ఉద్యోగులను, అధికారులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అధిక సంవత్సరం గనికి నిర్దేశించిన రెండు లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని, అనుకున్న సమయాన్ని కన్నా ముందుగానే నిర్దేశించిన లక్ష్యం కన్నా అదనపు ఉత్పత్తిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, గని రక్షణాధికారి రమేష్, డిప్యూటీ మేనేజర్ జశ్వంత్, సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్, ఏఐటీయూసి గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏరియాలోని భూనిర్వాసి తులు, సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, వారి భార్యలకు డిప్లమా కంప్యూటర్ అప్లికేషన్స్ (డిసిఏ), స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శు క్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమగూడెం, మందమర్రి, రామకృష్ణాపూర్, చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిసిఏ (కంప్యూటర్స్) శిక్షణ తరగతులు పట్టణ మార్కెట్ ప్రాంతంలోని మాయ కంప్యూటర్స్ లో నిర్వహించగా, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలోని యోగా హాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకోదలచిన అభ్యర్థులు ఫిబ్రవరి 3 నుండి 7 లోపు వారి ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తండ్రి లేదా భర్త సింగరేణి ఉద్యోగి అయినట్లయితే వారి ఐడెంటిటీ కార్డు లేదా జీతం చిట్టి తదితర జిరాక్స్ లతో ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ విభాగం, సింగరేణి సేవా సమితి విభాగంలో దరఖాస్తు అందజేయాల్సిందిగా సూచించారు.

బాలల భవిష్యత్తు కోసం అపరేషన్ స్మైల్ , అపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు

భాగస్వాములవుతున్న పోలీస్, శిశు, విద్య,బాల సంరక్షణ శాఖలు..స్వచ్ఛంద సంస్థలు...

అందుబాటులో డయల్ 100, 1098 టోల్ ఫ్రీ నంబర్లు

అపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో 70 మంది బాలకార్మికులకు విముకి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

బాలలకు బంగారు భవిష్యత్తు అందించాలనే లక్ష్యం తో బాలకార్మికులకు విముక్తి కల్పించి.. తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనుగోనేందుకు అధికారులు ఏటా ఆపరేషన్ స్మైల్,అపరేషన్ ముస్కాన్ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,వీధి బాలలు కుండా చేయడం, భిక్షాటన చేసే బాలలు లేకుండా చూడడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం కార్యాచరణను రూపొందించిన కార్యక్రమంలో మహిళా,శిశు సంక్షేమ, పోలీసులు, కార్మిక, శిశు సంరక్షణ శాఖ విభాగాలకు చెందిన అధికారులతో కూడిన కమిటీల ఆధ్వర్యంలో జనవరిలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారని అన్నారు. ఈ తనిఖీల్లో 70 మంది బాల బాలికలకు విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు ఇతర రాష్ట్రాల బాలలను వారి ప్రాంతాలకు పంపించామన్నారు. బడికి దూరమైన పిల్లలు, అనాథ పిల్లలు, బాల కార్మికులను గుర్తించి వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిచడంతోపాటు వారికి అక్షరజ్ఞానం కల్పి ంచేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా అయా శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.

విద్యార్థినిలను అభినందించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకున్న రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అభినందించారు. స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు డి. శ్రీవల్లి, జి.గాయత్రి దక్షిణ భారత స్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకొని జాతీయ స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు పోటీలో నిలచిన సందర్భంగా వారిని కలెక్టర్ ప్రతిభతో రాణించాలని తెలిపారు.

ఘనంగా సంపత్ గౌడ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు బొంబోతుల సంపత్ గౌడ్ జన్మదిన వేడుకలను కామారెడ్డి పట్టణంలోని విజయదుర్గ రెస్టారెంట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి కేకు కోసి ఆనంద ఉత్సవాల మధ్య ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. గాంధారి, సదాశివ నగర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు జై గౌడ ఉద్యమం నాయకులు ఈ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొంబోతుల లింగాగౌడ్, బాలా అర్జున్ గౌడ్, సంఘం కుమ్మరి రాములు, మద్దెల భాగయ్య,రాంగోళ్ళ మురళి గౌడ్, బండారి సాయిరాం గౌడ్, అంకన్న గారి నగరాజ్ గౌడ్,అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్దా గౌడ్, బొంబోతుల నరేష్ గౌడ్, రవికుమార్ గౌడ్ ,నందివాడ బాబా గౌడ్, కాషా గౌడ్, జగ్గ బాలరాజు, చిందం రాజయ్య, బొంపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులకు మించి అక్రమ నిర్మాణం చేపడుతున్న

మాజీ కార్పొరేటర్ పై జోనల్ కమిషనర్ కు పిర్యాదు....

ఆల్ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యుడు ఉప్పు రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని మూసాపేట లో మాజీ కార్పొరేటర్ ఇంటి నెం.12-4-73 లో జి.హెచ్.ఎం.సి మం జూరు చేసిన అనుమతులకు విరుద్ధం గా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉప్పు రామకృష్ణ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కు డిప్యూటీ కమీషనర్ కు గురువారం నాడు పిర్యాదు చెయ్యడం జరిగింది. డిప్యూటీ కమీషనర్ సానుకూలంగా స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పు రామ కృష్ణ మాట్లాడుతూ ఇంటి నెం.12-4-73 లో రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అక్రమంగా మూడో అంతస్తును నిర్మిస్తున్నారని, రోడ్డును ఆక్రమించి అధిక వైశాల్యంలో భవనాన్ని నిర్మిస్తున్నారని ఆరోపించారు. కాలనిలోకి పెద్ద వాహనాల రాకపోకలకు ఈ అక్రమ నిర్మాణం అడ్డుగా ఉందని అన్నారు. కె.పి.ఎం గ్రౌండ్ లో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించే వినాయక, దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలకు ఈ అక్రమ నిర్మాణం వలన అంతరాయం కలిగే అవకాశం ఉందని అన్నారు. ఈ అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కి పూర్తి ఆధారాలతో పిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు..

ఇంద్రవెల్లి సభకు తరలిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి నిర్వహిస్తున్న పునః నిర్మాణ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, ఈ సభకు మండలం, పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఇంద్రవెల్లికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ, రాష్ట్రంలో మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం,అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మొట్టమొదటి బహిరంగ సభ ఇంద్రవెల్లిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనున్నారు. సభా వేదికపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు తోపాటు ఇతర పథకాలపై సైతం ప్రసంగించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సైతం ఇదే వేదిక పై రేవంత్ రెడ్డి మ్రోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, నేరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, ఎండి జమీల్, ఎండి సుకూర్, కడలి శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, కడారి జీవన్ కుమార్, ఆలం శంకర్, జమాల్పురి నర్సోజి, లూథర్, ఓడ్నాల కొమురయ్య, ఏటూరి సత్యనారాయణ వేముగంటి రవీందర్, ఆకుదారి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, వడ్లకొండ రంజిత్ గౌడ్, బండారి శ్రీనాథ్, శ్రీరాముడు సాయి, కాల్వ కుమార్, రేగుంట రాజయ్య, శేఖర్, నాసర్, హనుమంతు, మల్లేష్, పోషం,శ్రీనివాస్, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పాలక వర్గానికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల పదవి కాలం ముగిసిన గ్రామ పంచాయతీ పాలక వర్గానికి జిపి కార్యదర్శి సౌమ్య, కారోబార్ చంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంజుల నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బాలకిషన్ గౌడ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో పాలకవర్గ సభ్యులు అభివృద్ధి చేసిన పనులను గుర్తు తెచ్చుకుని పాలుపంచుకున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ఈగ సంజీవరెడ్డి

ప్రతి విజేతకు ప్రోత్సాహక నగదు బహుమతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు ఆ సంఘం చైర్మన్ ఈగ సంజీవరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.జిల్లా పెటా సంఘం ఆధ్వర్యంలో ఇదివరకు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జీవిత చరిత్రకు సంబంధించి నిర్వహించిన ఆన్లైన్ క్విజ్ పోటీలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి మొత్తం 132 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అదే విధంగా రెండవ విడత నిర్వహించిన నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఇంటర్నేషనల్ స్టార్ బాక్సర్లు,అర్జున అవార్డు గ్రహీతలు మహిళల విభాగంలో నిఖత్ జరీన్,పురుషుల విభాగంలో మొహమ్మద్ హుసాముద్దీన్ లకు సంబంధించి వారి క్రీడా ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ క్విజ్ పోటీలు నిర్వహించారు.నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ మండలం తాడిబిలోలి జిల్లా పరిషత్ హై స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న గొట్టిపాటి వెంకటేశ్వరరావు తన సొంత సాఫ్ట్వేర్ ద్వారా ఈ క్విజ్ ఆన్లైన్ పద్ధ తిని రూపకల్పన చేశారు.ఒక్కో విద్యార్థికి 50 ప్రశ్నలకు సంబంధించి 30 నిమిషాల కాలవ్యవధిని కేటాయించారు. ఇందులో ఒక్కో స్కూల్ నుంచి కేవలం ఇద్దరు విద్యార్థులకు మాత్రమే అనుమతిని కల్పించగా మొదటి విడత నిర్వ హించిన క్విజ్లో 132మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు.అందులోంచి మొదటి పది మంది విజేతలను ప్రకటించారు.రెండవసారి నిర్వహించిన క్విజ్ పోటీలలో 146 మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించగా అందులో నుంచి సైతం మరో పదిమంది విజేతలను ప్రకటించారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపా ధ్యాయుల సంఘం చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ఒక్కో విజేతకు టీ షర్టు తో పాటు రూ.500ల ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు.విద్యార్థుల్లో ఇలాంటి సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు నిర్వహించి మేధో శక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం పట్ల జిల్లా వ్యాయామ ఉపా ధ్యాయ సంఘం బాధ్యులను అభినందించారు. అదే విధంగా తన వంతు బాధ్యతగా పూర్తి సహాయ సహకారాలను అందజేసి ప్రోత్సా హానికి ముందు ంటారని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్య దర్శులు విద్యాసాగర్ రెడ్డి,మల్లేష్ గౌడ్, సురేందర్, రాజేందర్, సునీత, శ్రీలత, శ్యామ్,అనురాధ, మహమ్మద్ అజ్మత్ ఖాన్, నరేంద్రచారి, భూపతి, మధుసూదన్, కవిత,ఆశా జ్యోతి, సురేష్, రమణ, వెంకటశ్వరరావు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పాతర్లపాడు గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం

కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్సిటీ అధ్యాపకులు ఉదయ్ కుమార్ .

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం రోజున పివి నరసింహారావు పశు యూనివర్సిటీ మరియు ఆచార్య ఎన్జీరంగా పశువుల యూనివర్సిటీ ప్రొఫెసర్లు, అధ్యాపకులు ,విద్యార్థులు, వెటర్నరీ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది .ఈ యొక్క క్యాంపులో పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, గాలికుంటు వ్యాధులు, చూడు పరీక్షలు తదితర జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది .ఈ యొక్క క్యాంపును గ్రామ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు ఉదయ్ కుమార్ , ఎడి శ్రీనివాసరావు, మరియు చింతకాని వెటర్నరీ డాక్టర్ రాంజీ ,నాగులవంచ వెటర్నరీ డాక్టర్ శ్రీ హరి మరియు ఖమ్మం పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్లు తదితరులు పాల్గొని పశువులకు వైద్య చికిత్సలు అందించారు. ఈ క్యాంపులో పశువుల యజమానులు గొర్రెలు మేకల యజమానులు అత్యధిక సంఖ్యలో వచ్చి పశువులు ఆవులు మేకలు గొర్రెలకు పశు వైద్య సేవలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు మద్దినేని పరిమిత, నాగేశ్వరరావు, బొర్రా లక్ష్మీనారాయణ, పంచాయతీ సెక్రెటరీ రవీంద్ర గోపాల్ మిత్ర తాత వెంకటేశ్వర్లు, పంచాయతీ మల్టీ వర్కర్లు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశ ఏర్పాట్ల ను పరిశీలించిన

పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఫిబ్రవరి మూడవ వ తేదీన జరుగు బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్ల పర్యవేక్షణ నిమిత్తం .. బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా,కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్ కి వెళ్లి పరిశీలించారు.అలాగే టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్న, ఈ సమావేశానికి కూకట్పల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా సతీష్ అరోరా కోరారు.

ఇండియన్ బాక్సర్ల బృందానికి కోచ్ గా అయితేసాముద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండియన్ బాక్సర్ల బృందానికి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ అయితేసాముద్దీన్ కోచ్ గా వ్యవహరిస్తున్నారు.నిజామాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ గా వ్యవహరిస్తున్న మహమ్మద్ సంసముద్దీన్ కుమారుడు పలుమార్లు అంతర్జాతీయ స్థాయిలో రాణించాడు. అయితే ఈ నెల 2 నుంచి 12 వరకు సోఫియా బల్గేరియా సిటీలో జరగనున్న 75వ స్టాండ్జా బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ కేటగిరీల ఇండియన్ బాక్సర్ల బృందానికి ఈయన కోచ్ గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా కోచ్ సంసముద్దీన్, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ బాధ్యులు మహమ్మద్ ఎత్తేషాముద్దీన్, మొహమ్మద్ యాసిన్ తరాడియా, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి... వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నుండి పీజేఆర్ నగర్ కు వెళ్లే సీసీ రోడ్డు కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు పెండింగ్ నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సి.ఎచ్ భాస్కర్, ఖాజా, వెంకటేష్ గౌడ్, ఇంతియాజ్, పోశెట్టిగౌడ్, మహేష్, కటికరవి, మహబూబ్, సాయిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

ఇంద్రవెల్లి సభకు తరలివెళ్లిన మాక్లూర్ కాంగ్రెస్ కమిటీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల కాంగ్రేస్ కమిటీ నాయకులు, శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యములో ఇంద్రవెల్లి సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమములో నాయకులు అరిఫ్, పుప్పాల చిన్న, జి వినోద్,శ్రీకాంత్, టి గంగాధర్, మహేష్, చింటు ఇతర కాంగ్రేస్ నాయకులు యున్నారు

డివైడర్ ను డీకొని ఇరువురి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త కొల్చారం మెదక్

మెదక్ జిల్లా కోల్చారం సమీపంలో వున్నా లోతు వాగువద్ద ద్వి చక్ర వాహనంపై వెళ్తు ప్రమాదవశాత్తు డివైడర్ ను డికొని ఇరువురు మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన అరిఫ్ (55) అక్కడికక్కడే మృతి చెందగా, మాజీ వార్డ్ సభ్యుడు మహమ్మద్ (48) ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీరు కౌడిపల్లి నుండి కోల్చారం వెళ్లే మార్గం లో ప్రమాదం జరిగిందని తెలిపారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఫిబ్రవరి 4వ తేదీన నెలకొండపల్లి లో జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా స్థాయి విస్తృత కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని చింతకాని మండలం అధ్యక్షుడు తోటకూరి శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి ఉదారపు నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు శుక్రవారం నాగులవంచ ఉన్నత పాఠశాల, మరియు ప్రాథమిక పాఠశాల మరియు చిన్న మండవ, సీతంపేట పాఠశాలలో జరిగిన ఉ పాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాస్థాయి విస్తృత కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మరియు రాష్ట్ర నాయకులు చావా రవి దుర్గాభవాని హాజరవుతారని తెలియజేశారు. విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యలను ఈ సమావేశాల్లో చర్చిస్తారని అనేక తీర్మానాలు చేస్తారని తెలియజేశారు ఈ సందర్భంగా లివిద్యా కమిషన్ను కూడా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి కృష్ణ, కె. విజయ, కె. సునీల్ కుమార్, టి. కృష్ణవేణి, పి.ఎ.ఎమ్. ఉషా దేవి, కె.కవిత, ఎస్. సుచేత, ధర్మరాజు ఆదాము అంజాద్ ఖాన్ పి నాగేశ్వరావు ఎం నాగేశ్వరావు జెట్టి రాంబాబు గారు మరియు నాగులంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె వెంకటేశ్వర్లు గారు, హరికృష్ణ, శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

సర్పంచులను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి యాద్గర్ పూర్ సర్పంచ్ విజయ్ చిన్న సాయన్న, రుద్రూర్ సర్పంచ్ ఇందూరు చంద్రశేఖర్ , వర్ని ఎస్ఎన్ పురం సర్పంచ్ నేమాని నాగమణి వీర్రాజు లు గ్రామంలో ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించి పదవి విరమణ పొందిన సందర్భంగా శాలువతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఇలాగే పదవి ఉన్నా, లేకున్నా ,గ్రామీణ స్థాయిలో నిరుపేద ప్రజలకు సేవలు అందించడంలో ముందుకు ఉండాలని సూచించారు. మానవసేవయే మాధవసేవ గుర్తించినప్పుడే నాయకుడు భవిష్యత్తులో ఎదుగుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్టాల్ పోటీలకు ధర్మారం బి విద్యార్థిని నేహా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ధర్మారం తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన విద్యార్థిని నేహ జాతీయస్థాయి పోటీ లకు ఎంపికైందని ప్రిన్సిపల్ సంగీత మేడం తెలిపారు.గత నెల ఆర్మూర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్టాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఈనెల చత్తిస్ ఘడ్ లో ఈ నెల 3 నుంచి

అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.

టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామం నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా, అక్ర మంగా ఇసుక తీసుక పోతున్న రెండు ట్రాక్టర్లను, పెట్రోలింగ సమయంలో పట్టు కొని బిచ్కుంద పోలీస్ స్టేషన్కు రెండు ట్రాక్టర్లను తీసుకు రావడం జరిగింది . అను మతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ట్రాక్టర్ ఓనర్ తో పాటు, డ్రైవర్ పై కూడా చట్టపరమైన చర్య తీసుకుంటామని

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

ప్రజల్లో అవగాహన పెరగడంతోనే అగ్ని ప్రమాదాల సంఖ్య తగ్గింది

ఈ అవగాహన కార్యక్రమాలతో ఇతరులకు అవగాహన కల్పించాలి

నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో ప్రస్తుతం అగ్ని ప్రమాదాల సంఖ్య గణనీయంగా కొంతమేరకు తగ్గుముఖం పట్టిందని నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి నర్సింగ్ రావు అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డెమో కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని లలిత మహల్ థియేటర్ సమీపంలో ఉన్న గజానన్ ఇండస్ట్రీలో అగ్నిమాపక సిబ్బందితో కలిసి అవగాహన ప్రదర్శన నిర్వహించారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ గతంలో గుడిసెలు, గడ్డివాములు అగ్ని ప్రమాదాలు సంభవించేవని తెలిపారు. కానీ ప్రస్తుతం ఆధునికత సంతరించుకున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు విభిన్న రకాలుగా జరుగుతున్నాయని తెలిపారు. వాటిని నివారించడంలో అశ్రద్ధ, నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో తగదన్నారు. దాదాపుగా అశ్రద్ధ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదాలు సంభవిస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. ఈ విషయంలో అక్కడ పనిచేసే సిబ్బంది కార్మికులు ఎవరైనా అగ్నిమాపక శాఖ సూచించిన చిట్కాలను వినియోగిస్తూ ఎంత పెద్ద అగ్నిప్రమాదం నైనా నివారించవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి ప్రయోగాత్మక ప్రదర్శనలను వారితో స్వయంగా చేసి చూపించారు. ఇకపోతే వంట గదిలో గ్యాస్ సిలిండర్ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్న విషయాన్ని గ్యాస్ సిలిండర్ ద్వారా చూపించారు. ఇందులో మన నిర్లక్ష్యం కారణంగానే గ్యాస్ సిలిండర్కు ఉన్న రెగ్యులేటర్ సరైన రీతిలో అమర్చికపోవడం, రెగ్యులేటర్ నుంచి స్టా కి వెళ్లే పైపు లీకేజీ వంటి వాటి ద్వారానే అగ్ని ప్రమాదం చోటు చేసుకునే పరిస్థితులు ఉంటాయన్నారు. ముందుగా అలాంటి నిర్లక్ష్యాన్ని వీడాలని తెలియజేస్తూ అటువంటి అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో దానిని నివారించాల్సిన మనకు అందుబాటులో ఉన్న వస్తువులు, పరికరాల ద్వారానే నివారించవచ్చని సూచించారు. అదేవిధంగా చమురు ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించేందుకు వినియోగించే పద్ధతులను సైతం ఫైర్ సిబ్బంది ద్వారా చేసి చూపించారు. అనంతరం సుమారు 300 మందికి పైగా గజానన్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న వారంతా వారి సందేహాలను తెలియజేయగా వాటన్నింటికీ ఆయన నివృత్తి చేశారు. అంతేకాకుండా ఇదివరకు ఎక్కడ లేని విధంగా అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన చిట్కాలను ఫైల్ సిబ్బంది ద్వారా తెలుసుకున్నామని వారు సంతృప్తి చెందుతూ ఫైర్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తిరుపతి, ఆశిష్ కుమార్, అరుణ్ యాదవ్, కిరణ్ కుమార్, హరి తదితరులు ఉన్నారు.

జిల్లా పెటా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించబడిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంఘం చైర్మన్ ఈగ సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం ఆయన సొంత ఖర్చులతో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తూ ఆయన హయాంలో ఈ క్యాలెండర్లను తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని, ఆ వృత్తిని ఎంచుకొని అందుకోసం పాటుపడుతున్న ప్రతి వ్యాయామ ఉ పాధ్యాయున్ని ఆయన అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణతో పాటు క్రీడారంగంలో అంచలంచలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేర్చే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయుల పైన ఉ ందన్నారు. వారు చేస్తున్న కృషికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి బి.మల్లేష్ గౌడ్, సురేందర్,రాజేందర్, సునీత,శ్రీలత, శ్యామ్,అనురాధ,అజ్మత్ ఖాన్, నరేంద్ర చారి, భూపతి, మధుసూదన్, కవిత, ఆశాజ్యోతి, సురేష్, వెంకటేశ్వరరావు,సదమస్తుల రమణ,ప్రవీణ్ కుమార్,శ్రీకాంత్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామ పంచాయతీ కార్యవర్గం పదవి కాలం ముగిసినందున గ్రామానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల ఎంపీడీవో జగదీశ్వర్ చారి పదవి బాధ్యతలు చేపట్టారు.ఐదేళ్లు గ్రామానికి సేవలు అందించిన గ్రామ సర్పంచ్,గ్రామ పంచాయతీ పాలకవర్గానికి మండల ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించి,పాలకవర్గానికి శాలువాతో సన్మానించారు.

ఇబ్రహీం పేట్ గ్రామ సర్పంచ్ మాలేపూ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో

ఘనంగా గ్రామ పంచాయతీ పాలక మండలి వీడ్కోలు సమావేశం.....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీం పేట్ పదవీ కాలం పూర్తి అయినందున గ్రామ సర్పంచ్ సభ్యులకు పాలక మండలి సభ్యులకు ఘనంగా శుక్రవారం చేసి, సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్, పాలక మండలి సభ్యులు గ్రామానికి చేసిన అభివృద్ధిని పంచాయతి పాలక వర్గం 5 సంవత్సరాల ఎం. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వార్డ్ వీడ్కోలు సమావేశం ఏర్పాటు సేవలను గ్రామస్తులు అందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి పాలక వర్గం,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతి సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.బొర్లం గ్రామపంచాయతీ ఆవరణలో.బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డీ, మంద శ్రీనివాస్ వార్డ్ మెంబర్లు పాలకవర్గం సభ్యులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటికి నిప్పు పెట్టిన ప్రియురాలు కుటుంబ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త శివంపేట్ మెదక్

మెదక్ జిల్లా శివంపేట మండలం దొంతి గ్రామంలో ఉ ద్రిక్తత పరిస్థితి నెలకొంది. అదే గ్రామానికి చెందిన జ్యోతి అనే యువతి ప్రశాంత్ అనే అబ్బాయిని ప్రేమించింది. వీరి ప్రేమ కొంతకాలంగా సాగుతుంది. గురువారం రోజు యువతీ యువకుడు ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన అమ్మాయి తల్లిదండ్రులు, వారి తరపు బంధువులు అబ్బాయి ప్రశాంత్ ఇంటికి ఆగ్రహంతో నిప్పంటించారు. ఈ సందర్భంలో ఇంటిలోని వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ అధ్యక్షునిగా వాసిరెడ్డి సీతారామయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. శుక్రవారం సమావేశంలో సీతారామయ్య ను ఈ మేరకు కౌన్సిల్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, అనునిత్యం కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న సీతారామయ్య కృషిని గుర్తించి, ఆయనను ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షునిగా ఎన్నుకోవడం హర్షనీయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారామయ్యకు సింగరేణి వ్యాప్తంగా గల యూనియన్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.

5 నుండి ఇవిఎం ల ఫస్ట్ లెవల్ చెకప్

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఈ నెల 5 నుండి ఇవిఎం ల ఫస్ట్ లెవల్ చెకప్ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శు క్రవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇవిఎం గోడౌన్ ను తనిఖీ చేశారు. బ్యారికెటింగ్, భద్రత తదితర అన్ని ఏర్పాట్లు చేసి, ఫస్ట్ లెవల్ చెకప్ కి చర్యలు తీసుకోవాలన్నారు.ఐసిఐఎల్ ఇంజనీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 5 నుండి పది రోజుల పాటు ఇవిఎం ల తనిఖీ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్,కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు,సూపరింటెండెంట్ మదన్ గోపాల్,అధికారులు ఉన్నారు.

పదవిలో ఉన్నా.. లేకున్నా నేను గ్రామ సేవకున్నే...

సర్పంచ్ కూరేళ్ల శ్రీధర్....

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

తాను సర్పంచ్ గా 5సంవత్సరాలు గ్రామానికి సేవ చేసుకొన్నానని,దీనికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు,పలు శాఖల అధికారులు ఎంతో సహకరిం చారని,తమ పదవీ కాలం ముగిసినందున భవిష్యత్తులో పదవిలో ఉన్నా... లేకున్నా తాను మాత్రం గ్రామ సేవకున్నే అని వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ కూరేళ్ల శ్రీధర్ పేర్కొన్నారు.శుక్రవారం ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సర్పంచ్ శ్రీధర్ ను,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులను గ్రామస్తులు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ.... గతంలో కంటే తమ పాలనలో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని, దీనికి అన్ని డిపార్ట్మెంట్ లు చక్కగా పనిచేసాయని అన్నారు. నిధులు వచ్చినా రాకున్నా గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనుల్లో ముందుకు సాగడం జరిగిందన్నారు. తాను ఏస్థాయిలో ఉన్న తన కుటుంబ అభివృద్ధి కి ఎలా పాటుపడతానో అలాగే గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు.ఈసందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోమటి విజయ సత్యం, అనిత,స్వామి,రమేష్, వాల్కి, రేఖ, జావిద్, సెక్రెటరీ గంగాధర్, అంగన్వాడి టీచర్ లు దేవకుమారి, మైనావతి, షబానా బేగం, స్కూల్ చైర్మన్ సంతోష్, కారోబార్ గుణతేజ, ఆశావర్కర్ సుశీల, ఆంజనేయులు, గోవింద్, రవి,కృష్ణ, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

కార్మికుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా...

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్ టియుసి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా డా"బుద్దారం మురహరి నియామకం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జాతీయ స్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం..మాజీ డీజీపీ, చీఫ్ సెక్రటరీలను ముప్ప తిప్పలు పెట్టిన వ్యక్తి, జాతీయ ఎస్సి,ఎస్టీ,బిసి కమీషన్ లలో వందల సంఖ్య లో కేసులు వేసిన ధీరత్వం, పోలీసులను జాతీయ కమీషన్ల చుట్టూ తిప్పిన దైర్యశాలి, పలువురి అభినందనలు,ప్రజా సేవకి అవకాశం కల్పించిన జాతీయ టీంకు ధన్యవాదలు, ఇండి యన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులుగా డా"బుద్దారం ముర హరిని జాతీయ ప్రధాన కార్యదర్శి హౌసిలింద్ర ప్రసాద్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ ,కర్ణాటక ఇంచార్జి ఎ.కె.చౌదరిలు ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల పైన,కార్మికులపైనా జరిగిన దాడులకు వ్యతిరేకంగా బాధితుల పక్షనా నిలబడి అనేక పోరాటాలు చేసి భాదితులకు న్యాయం చేకూరేవరకు విశ్రమించకుండా పని చేసినట్లు గుర్తు చేశారు. ఆ అంకితభావం,తెగింపును చూసి జాతీయ కమిటీ తనకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం తనకు గర్వంగా ఉందన్నారు.స్వయంగా కార్మిక కుటుంభం నుండి వచ్చిన తనకు కార్మికుల కష్టసుఖాల గురించి అవగాహన ఉందన్నారు.రాష్ట్ర కార్మికుల పక్షాన ప్రత్యేక్షంగా పోరాటం చేయడానికి తాను శాయశక్తులా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన కార్మిక సోదరి,సోదరులకు హామీ ఇచ్చారు. తనను నమ్మి ఇంతటి గురుతర భాద్యతను తనకు అప్పగించిన జాతీయ అధ్యక్షులు స్వామినాథ్ జైస్వాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి హౌ సిలింద్ర ప్రసాద్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ, కర్ణా టక ఇంచార్జి ఎ.కె.చౌదరికి అదేవిధంగా రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలోని వివిధ రం గాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి ఆపద, అవసరం ఉ ంటె తన దృష్టికి తీసుకవస్తే తప్పకుండ న్యాయం జరిగేలా చర్య లు చేపడుతానని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన ఎన్నికపట్ల సిరిసిల్ల రాజయ్య మాజీ యంపి, జాతీయ ఉపాధ్యక్షులు, ఎల్కచెను సాయి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,మన్నె శరణ్యా రెడ్డి మహిళా విభాగం అధ్యక్షులు,బంగారి పర్వతాలు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జర్నలిస్టు సంఘాల, యూనియన్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు కార్య కర్తలు, జర్నలిస్టు సోదరులు, కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయనకు శుభకాంక్షలు, తెలియ జేయడం జరిగింది.కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తా, తెలంగాణ రాష్ట్రంలో 75శాతం ప్రజలు వివిధ రంగాలలో కార్మికులుగా ఉపాధి పొందుతున్నారు. కొందరు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి పొందు తున్నారు. మరికొందరు తప్పని పరిస్థితిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ దయనీయ స్థితిలో మగ్గుతున్నారు.అదే కాకుండా నిర్మాణ రంగంలో,వివిధ కంపెనీలలో, అత్యంత ప్రమాదకర రంగాలలో సైతం విధులు నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నారు. ఇటువంటి అనేక రకాలైనటువంటి రంగాల కార్మికుల కోసం నా వంతుగా కృషి చేస్తూ కార్మికులకు సహకారం అందిస్తానని అన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం బీర్కూర్ మండల్ ల్లో కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా పర్యటిస్తున్న సందర్భంగా రోడ్డు పక్కన కుక్క గుద్ది పడిపోయిన వ్యక్తిని తన సొంత వెహికిల్ ల్లో బాన్సువాడ హాస్పిటల్ కి తరలించి చికిత్స చేయించడం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను విశ్రాంత ఉద్యోగులకు అందజేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం కన్వీనర్ శంకర్, సంఘం సభ్యులు శంకర్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

ఎయిడ్స్ ఓటు హక్కు పై అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని దేశాయి పేట్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ వ్యాధి నివారణ, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత పై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి కాసాల యాదవ్ అధ్యాపకులు స్వరూప్ కుమార్, ఆఫీస్, మహేష్ ,ఆరిఫ్, ఇక్బాల్, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత మాసోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు, ప్రజల శ్రేయస్సు కోరి వారం రోజులు నిర్వహించాల్సిన రోడ్డు భద్రత వారోత్సవాలను నెలరోజులు నిర్వహిస్తూ, డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మంచిర్యాల అసిస్టెంట్ వెహికల్ మోటర్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని టిఎస్ఆర్టీసి బస్టాండ్ లోని ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ వెహికల్ మోటర్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. పబ్లిక్ ట్రాన్స్ పోర్టు వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు, వారు సైతం ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా మితిమీరిన వేగం ప్రమాదాలకు దారితీస్తుందని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎప్పుడు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది లక్ష్మణ్ ఎస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు 6 లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

పట్టభద్రుల ఎమ్మెల్సీ కి పట్టభద్రులందరు ఈ నెల 6 లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు జాబితా సవరణ ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు జాబితా మొదటి నుండి రూపకల్పన చేయాల్సి ఉంటుందని అన్నారు. ఫారం-18 ద్వారా ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 24న డ్రాఫ్ట్ రోల్స్ ప్రదర్శించి, మార్చి 14 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, మార్చి 29న అభ్యంతరాలు పరిష్కరించి, ఏప్రిల్ 4 న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 2021 ఎన్నికల్లో 87,177 మంది పట్టభద్రులు నమోదుచేసుకోగా, ప్రస్తుతం ఇప్పటివరకు 53,463 మంది దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు. 107 పోలింగ్ కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎస్ఎస్ఆర్-2024 చేపట్టినట్లు, జనవరి 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకారం జిల్లాలో 12,16,832 మంది ఓటర్లు ఉండగా, దీనిలో 23,124 చేర్పులు, 20,435 తొలగింపులు చేసినట్లు ఆయన తెలిపారు. తొలగించిన ప్రతి ఓటరుకు సంబంధించి, సంబంధికులకు నోటీసు ఇచ్చి, ఫారం-7ద్వారా దరఖాస్తు స్వీకరించి, నిబంధనలు పాటిస్తూ, ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. శుక్రవారం నాటికి జిల్లాలో 12,19,521 మంది ఓటర్లుగా ఉన్నట్లు, ఇందులో 5,88,362 మంది పురుషులు, 6,31,072 మంది మహి ళలు, 87 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నార న్నారు. 18-19 సంవత్సరాల నూతన ఓటర్లు 37,740 మంది ఉన్నట్లు, ఎలక్టోరోల్ పై అభ్యంత రాలు ఉంటే ఫారం-7 ద్వారా దరఖాస్తు చేయ వచ్చ న్నారు. జిల్లాలో 1,455 పోలింగ్ కేంద్రాలు, ఒక అక్జిలరి పోలింగ్ కేంద్రం ఉన్నట్లు ఆయన తెలిపారు. క్రొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు ఈ నెల 15 నుండి ఎపిక్ కార్డులు అందు తాయన్నారు. ఎన్నికల నిర్వహణ ఎన్నికల కమీషన్ షెడ్యూల్ మేరకు సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ గుంతకంట్ల పిచ్చిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం ఫిబ్రవరి 2.

తెలంగాణ సాయుధ పోరాట యోధులు నాగారం తొలి సర్పంచ్ కామ్రేడ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి గారి ఆశయాలను సాధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో కామ్రేడ్ గుంతకంట్ల పిచ్చి రెడ్డి 97వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చురుగ్గా పాల్గొన్న మహాయోధుడని స్వతంత్రానంతరం నాగారం గ్రామ తొలి సర్పంచిగా నాన్ సమితి అధ్యక్షులుగా నల్గొండ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులుగా భారత ప్రభుత్వం నియమించిన స్వతంత్ర సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా సూర్యాపేట తాలూకా కార్యదర్శిగా పనిచేసే ప్రజా సమస్యల పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాల్పడ్డ మహనీయుడు గుంతకంట్ల పిచ్చి రెడ్డి అని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమస్యలు అనంతుల మల్లేశ్వరి, అంగన్వాడి హెల్పర్స్ అసోసియేషన్ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణ కుమారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బూర వెంకటేశ్వర్లు,ఏఐటియుసి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ గుగులోతు రాజారాం,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి,సిపిఐ నాయకులు శ్రీకాంత్ కోటరామస్వామి పాల్వాయి పున్నయ్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి మల్లేష్,వారి కుటుంబ సభ్యులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పోచారం కుటుంబం నుంచి తెలంగాణ తిరుమలకు విముక్తి కలిగించాలి

మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో గల తెలంగాణ తిరుమల దేవాలయానికి అన్ని తామే అన్నట్టుగా పోచారం కుటుంబము వ్యవహరించడాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తప్పు పట్టారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆ తెలంగాణ తిరుమల దేవాలయాన్ని తన సొంత ఆస్తిగా భావించి తామే ఆలయానికి ట్రస్టీలమని ప్రత్యేక జీవోను జారీ చేయించుకొని తమ సొంత ఆలయంగా భావిస్తూ ఆలయానికి తన కుటుంబ సభ్యులను శాశ్వత ట్రస్టులుగా నియమించుకోవడాన్ని అందుకోసం గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రద్దుచేసి వెంటనే ఆ దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పజెప్పాలని ప్రత్యేక అధికారిని లేదా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని వెంటనే నియమించి ఆలయ పరిరక్షణకు, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు, ఆలయ కార్యక్రమాలు జరిగేలాగా దేవాదాయ శాఖ పూర్తి బాధ్యతను తీసుకునేలా ప్రత్యేక జీవో రూపొందించి ధర్మకర్తలుగా ఉన్న పోచారం కుటుంబ సభ్యులను తొలగించాలని, దేవాలయాన్ని సమాజం ఆలయంగా అందుబాటులో ఉంచాలని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ను, ఎండోమెంట్ స్టేట్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందించి వెనువెంటనే తగు చర్యలు తీసు కోవాల్సిందిగా కోరారు. ఈ విషయమై ఎండోమెంట్ స్టేట్ కమిషనర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ స్పందిస్తూ విచారణ చేసి చర్యలు తీసు కుంటామని తెలియజేసినట్టు ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ ప్రసాద్, బంటు ప్రవీణ్, చైతన్య, అఖిల్, జైపాల్, గగన్, నవీన్,పాల్గొన్నారు.

మల్లు నందిని విక్రమార్క కి ఖమ్మం పార్లమెంట్ కేటాయించాలి

బందెల నాగార్జున

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

గతంలో జరిగిన ఎన్నికల్లో భట్టి విక్రమార్కసీఎల్పీ నేతగా బాధ్యతలు తీసుకొని పీపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్ర చేస్తున్న సమయంలో కూడా పార్టీకి కార్యకర్తలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ విజయంలో తన వంతు బాధ్యతలు నిర్వహించిన మల్లు నందిని విక్రమార్క సరైన వ్యక్తి అని జిల్లాలో మంచిపట్టున్న నేతగా ప్రతి గ్రామంలో పరిచయం ఉన్న వ్యక్తిగా మహిళలను యువతను ఆకర్షించడంలో నేర్పరి అని,అలాగే అమ్మ ఫౌండేషన్ పేరుతో జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేటువంటి నాయకులుగా ముద్ర ఉన్నది ఏ రకంగా చూసిన ఒక మహిళగా సేవాభావం కలిగిన వ్యక్తిగా రాజకీయంలో చతురత కలిగి నటువంటి వ్యక్తిగా విక్రమార్క గెలుపులో గత 20 సంవత్సరాల నుంచి తన కింమ్ కర్తవ్యాన్ని పోషిస్తున్నటువంటి వ్యక్తిగా మల్లు నందిని విక్రమార్క కి అనుభవం ఉంది. కావున ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని కేటాయించి సముచిత గౌరవం కల్పించాలని కోరారు.

సదరం క్యాంప్ ను వినియోగించుకోవాలి

- డి ఎం హెచ్ ఓ చందు నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లాలో సదరం క్యాంపులు ప్రతి బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెదక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కావున వికలాంగుల అర్హత సర్టిఫికేట్ కొత్తవి, రెన్యూవల్ కొరకు సదరం క్యాంపు కు హాజరు కావుటకు ముందుగానే మీ సేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ ఫిబ్రవరి 2024, మార్చ్ 2024 రెండు మాసములు చేసుకోవలసి ఉంటుంది.వారు నిర్ణయించిన తేదీ ఆధారంగా ప్రభుత్వ ఆసుపత్రి, మెదక్ జిల్లాకు హాజరు కావాలని కొరారు. అదే విధంగా సదరం క్యాంపు హాజరైన వారికి ఆరోజే సదరం సర్టిఫికేట్ ఇవ్వబడుతున్నది. ఇట్టి సదరం సర్టిఫికేట్ దివ్యంగా నిర్ధారణకు పరీక్షలకు వచ్చే వారు తప్పకుండా కోవిడ్ 19 నిబందనలు తప్పకుండా పాటించి, సదరం క్యాంపులకు రావలసిందిగా పత్రికా ప్రకటనలో తెలిపారు.సదరం క్యాంపు ప్రణాళిక ఫిబ్రవరి 2024 తేదీ: 06.02.2024 మంగళవారం ధృష్టి లోపం తేదీ: 07.02.2024, బుధవారం శారీరక వికలాంగులు తేదీ: 08.02.2024, గురువారం మూగ వినికిడి లోపం తేది: 9.02.2024, శుక్రవారం - మానసిక మాంద్యం తేదీ: 27.02.2024, మంగళవారం ధృష్టి లోపం తేదీ: 28.02.2024, బుధవారం శారీరక వికలాంగులు తేదీ: 29.02.2024 - గురువారం - మూగ వినికిడి లోపం సదరం క్యాంపు ప్రణాళిక మార్చ్ 2024 తేది: 05.03.2024 - మంగళవారం ధృష్టి లోపం తేది: 06.03.2024, బుధవారం శారీరక వికలాంగులు తేది 07.03.2024, గురువారం,మూగ వినికిడి లోపం తేదీ: 15.03.2024, శుక్రవారం - మానసిక మాంద్యం తేది: 26.03.2024, మంగళవారం - ధృష్టి లోపం తేదీ: 27.03.2024, బుధవారం - శారీరక వికలాంగులు తేదీ తేదీ: 8.03.2024 గురువారం - మూగ వినికిడి లోపం సదరం క్యాంపుకు వచ్చేవారు 1) మీ సేవ రశీదు 2) ఫోటో 3) ఆదార్ జిరాక్స్ మరియు 4) సంబంధిత మెడికల్ రిపోర్ట్స్ వెంట తీసుకురావాలని తెలిపారు.

మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శీతాకాల శిబిరంలో భాగంగా సోమేశ్వర్ గ్రామంలో శుక్రవారం మొక్కల పెంపకం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో పండ్లు,ట పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యాయులు సంతోష్, రుక్మిణి, స్వప్న, విటల్, నరేష్, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

వంకాయలపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10,016 లు విరాళం

టైమ్స్ ఆఫ్ వార్తచింతకాని

ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగులవంచలో 2 ఫిబ్రవరి 24 న పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయడం కొరకు గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్య నారాయణ 10,016 లు ఇవ్వడం జరిగినది.ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు అల్పాహారాన్ని అందించటం జరిగినది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ తో పాటు ప్రధా నోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వర్లు,ఎంపీఓ రవీంద్ర మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, పంచాయతీ కార్యదర్శి జయశ్రీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వంకాయలపాటి సత్యనారాయణ కి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న చెవిటి వెంకన్న యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం ఫిబ్రవరి 2.

భువనగిరి ఎంపీ టికెట్ కోసం శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గాంధీ భవన్లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ యాదవ వర్గం చెందిన తనకు ఈసారి కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు .తాను గత 30 సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గ సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ తుంగతుర్తి నియోజకవర్గం తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో గతంలో పార్టీలో కీలకంగా పనిచేశానని చెప్పారు. ఆనాడు తెలుగుదేశం కమ్యూనిస్టు పార్టీల దాడులను సైతం తట్టుకొని తుంగతుర్తిలో వారి దాడులను ఎదుర్కొని పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నానని ఆయన చెప్పారు. ఈసారి జరగనున్న ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన తనకు టికెట్ కేటాయిస్తే భువనగిరి నియోజకవర్గంలో యాదవుల ఓట్ల తోపాటు కాంగ్రెస్ పార్టీ ఓట్లు బలంగా ఉన్నందున తాను విజయం సాధిస్తానని అన్నారు .

చదువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన కళాశాల విద్యార్థినిలు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం మండలంలోని కొల్లూరు, నాగారం, గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని పలు కాలనీలలో తిరుగుతూ చదువు ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గంగాధర్ అధ్యాపకులు రమ్యశ్రీ, పద్మ, స్వప్న ,అనుపమ, శ్రీనివాస్ రావు, రామారావు, జాఫర్, విద్యార్థినిలు, తదితరులు, పాల్గొన్నారు.

అలీసాగర్ ఫిల్టర్ బెడ్ ను సందర్శించిన నగర మేయర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ పట్టణ ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకుంటామని పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా ఫిల్టర్ బెడ్ ల సంఖ్య ను మరిన్ని పెంచుతామని నిజామాబాద్ నగర మేయర్ నీతుకిరన్ పేర్కొన్నారు.శుక్రవారం ఎడపల్లి మండలం లోని అలిసాగర్ ఫిల్టర్ బెడ్ ను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరానికి పంపిణీ అవుతున్న త్రాగు నీటి సరఫరాను పరిశీలించారు.అలీసాగర్ చెరువు నుండి ట్యాంకులకు వచ్చే నీటిని,ట్యాంక్ లలో క్లోరినేషన్ విధానాన్ని, నీటి శుద్ధి తీరును ఆమె పరిశీలించారు.శుద్ధి అవుతున్న నీటిని త్రాగి చూశారు.ఈసందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు చేశారు.ప్రస్తుతం అలిసాగర్ లో నాలుగు ఫిల్టర్ బెడ్ లు ఉన్నాయని, అవసరమైతే మరొకటి పెంచుతామని అన్నారు. పెరుగుతున్న నగర జనాభాను దృష్టిలో పెట్టుకొని, అవసరాలను గుర్తించి తగు చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ డిఈ ఆనంద్ సాగర్, ఏఈ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సర్పంచుల పదవీకాలం

బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామాల్లో సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో పాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేంతవరకు ప్రత్యేక అధికారుల పాలనలోనే గ్రామ పంచాయతీలు కొనసాగనున్నాయి.ఈమేరకు ఎడపల్లి మండలంలోని 17 గ్రామ పంచాయతీలు శుక్రవారం నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఎడపల్లి, వడ్డేపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, అంబం (వై), జానకంపేట్ కు తహసీల్దార్ మోతీసింగ్, ఎఆర్ పి క్యాంప్, ధర్మారం గ్రామాలకు ఎంపీడీఓ కార్యాలయం సుపరిండెంట్ చంద్రశేఖర్,బాపునగర్, మంగల్పాహాడ్ గ్రామాలకు సందీప్, బ్రహ్మణపల్లి కి ఎంపీడీఓ గోపాల కృష్ణ, దుబ్బతండా ఎంఈఓ రామారావు, జైతపూర్, జమ్లం గ్రామాలకు వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్, కుర్ణపల్లి, ఠాణాకలాన్ గ్రామాలకు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ గబ్బర్ సింగ్,నెహ్రూనగర్ పోచారం గ్రామాలకు పి ఆర్ఏఈ లిఖిత,ఎమ్మెస్సిఫారంకు ఇరిగేషన్ ఏఈ రాజ్యలక్ష్మిలను నియమించారు.ఈమేరకు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

తిరుమలగిరి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నూతనంగా చార్జ్ తీసుకున్న గౌరవ సత్యనారాయణ గౌడ్ గారికి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ గారి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది మండలంలో శాంతి భద్రతలు కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్ సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రాపాక సోమేశ్ గారు 4 వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను గారు మాజీ వైస్ ఎంపీపీ సుంకర్ జనార్దన్ గారు రాము గౌడ్ గారు మూల రవీందర్ రెడ్డి గారు ఒకటో వార్డు కౌన్సిలర్ భాస్కర్ గారు మాజీ ఎంపిటిసి దుప్పెల్లి అబ్బాస్ తొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాంసపెల్లి మోహన్ సలీం కృష్ణ నాయక్ వీరు నాయక్ గారు నాలుగో వార్డు నాయకులు తోట ఉపేందర్ షేక్ రషీద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం అన్నారు.శుక్రవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించి నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై మహేంద్ర నాథ్,పోలీస్ సిబ్బందికి పలు సూచనలను చేశారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. శాంతియుతంగా గ్రామాల్లో ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు.రికార్డులను పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి రైటర్ రాజా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అమెరికాలో తెలుగు విద్యార్థి అనుమానాస్పద మృతి

న్యూఢిల్లీ:అమెరికాలో మరో భారతీయ విద్యార్థి శ్రేయాస్ రెడ్డి బెనిగర్ మరణం సంచలనం రేపుతోంది. అతని మరణానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.హైదరాబాద్ కు చెందిన శ్రేయాస్ రెడ్డి బెనిగర్ ఒహియోలోని లిండర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో విద్యార్థిగా ఉన్నాడు. శ్రేయాస్ తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటున్నారు.

సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ లకు కృతజ్ఞతాభివందనాలు తెలిపిన

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

గత అయిదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేసిన సర్పంచ్ లకు పాలక వర్గ సభ్యులకు కృత జ్ఞతాభివందనాలు తెలిపిన నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేయడంలో సర్పంచ్ ల కృషి ఎనలేనిది అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వం లోని గత బారాస ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే అని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధికంగా ఎంపిక అయినవి అంటే సర్పంచ్ ల కృషి, పట్టుదల, సమర్థవంతమైన పాలనా దీనికి కారణం.ప్రస్తుతం మీ పదవీ కాలం ముగిసినా, మీ పదవికి మాత్రమే విరమణ. ప్రజాసేవకు కాదు అని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠ ధామాలు నెలకొల్పడంలో,దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో మీ పాత్ర ఎనలేనిది.మీరు మరింతకాలం ప్రజాసేవలో ఉండాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

గ్రామ సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో మండలంలోని 17 గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలను స్వీకరించారు. మండల తహసిల్దార్ శ్రీనివాసులు అడివేముల,రామన్నగూడెం, ఎంపీ ఓ సందీప్ కుమార్ అర్వపల్లి జాజిరెడ్డిగూడెం,పిఆర్ ఏ ఈ అశోక్ వేల్పుచర్ల బొల్లంపల్లి, ఎం ఈ ఓ బాలు నాయక్ కుంచమర్తి ఉయ్యాలవాడ,ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇ కే మహేష్ కాసర్లపాడు పర్సాయపల్లి,ఏవో బి శశిధర్ రెడ్డి తిమ్మాపురం కోమటిపల్లి, డాక్టర్ బి అర్జున్ లోయపల్లి నాణ్య తండా,సి హెచ్ ఓ చరణ్ కొమ్మల సూర్య నాయక్ తండ, కోడూరు జి హరిస్వరూప్ లు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు.

కిలో రూ. 29కే భారత్ రైస్

(మొదటి పేజీ తరువాయి)..

ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌లపైనా భారత్ రైస్ లభిస్తుందని చోప్రా చెప్పారు.5 కేజీలు, 10 కేజీల బ్యాగుల్లో భారత్ రైస్ అందుబాటులో ఉంటుందని చోప్రా చెప్పారు. రిటైల్ మార్కెట్లో తొలి దశలో 5 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించాలని కేంద్రం నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే భారత్ ఆటా కిలో రూ.27.50, భారత్ దాల్ (శనగపప్పు)ను కిలో రూ.60 చొప్పున కేంద్రం విక్రయిస్తున్న విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా బియ్యం ఎగుమతులపై ఆంక్షలను ఎత్తివేస్తారంటూ వస్తున్న వార్తలపైనా చోప్రా స్పందించారు. ధరలు అదుపులోకి వచ్చేంతవరకు ఆంక్షలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.అలాగే రిటైలర్లు, హోల్ సేల్ వ్యాపారులు, ప్రాసెసర్లు ప్రతి శుక్రవారం తమ వద్ద ఉన్న నిల్వల వివరాలను మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. నూకలు, నాన్ బాస్మతి బియ్యం, పారా బాయిల్డ్ బియ్యం, బాస్మతి బియ్యం వివరాలను వారు వెల్లడించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. బియ్యం పెద్ద ఎత్తున నిల్వ చేయకుండా ఈ చర్య నిరోధిస్తుందని చోప్రా తెలిపారు.నిల్వలపైనా పరిమితులు విధించబోతున్నారా అని విలేఖరులు ప్రశ్నించగా, అవసరమైతే ఏ నిర్ణయమైనా తీసుకునే అవకాశం ఉంది అని చోప్రా ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. దేశంలో బియ్యం తప్ప మిగతా నిత్యావసరాల ధరలు అదుపులో ఉన్నాయని తెలిపారు.

ప్రాజెక్టులు అప్పగించం

(మొదటి పేజీ తరువాయి)..

ప్రతియేటా కృష్ణాలో లభ్యత నీటిలో తెలంగాణ ఎపి మధ్య 34బీ66 నిష్పత్తిలోనే నీటి కేటాయింపులపై రెండు రాష్ట్రాల అవసరాలకు తగ్గట్టుగా త్రిసభ్య కమిటీలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఆ నిర్ణయాలను అమలు చేసే బాధ్యత మాత్రం బోర్డు తీసుకుంటుందని తెలిపారు. ఎపికి కృష్ణాలో కేటాయించిన 66శాతం నీటిని ఎన్‌బ్లాక్‌గా ఆ రాష్ట్రం తన అవసరాలకు తగ్గట్టుగా ఎక్కడి నుంచైనా వాడుకోవచ్చని తెలిపారు. అయితే బేసిన్ బయటి ప్రాంతాలకు నీటిని వాడుకోవటాన్ని మాత్రం అంగీకరించం అని తెలిపారు. అంతే కాకుండా ఎపిలో అనధికార ప్రాజెక్టులు ఉండరాదని, రాయలసీమ పథకం పనులు కూడా వేగంగా జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చినందున వాటిని పరిశీలించమని బోర్డును కోరామన్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర నీటి అవసరాలు , నీటివాటాలు తదితర అంశాలను అపెక్స్ కౌన్సిల్‌కు రెఫర్ చేయమని కూడా కోరినట్టు తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 03-02-2024

అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఎన్నికై ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎంపీటీసీ మరుపట్ల సురేష్ పాలకవర్గానికి శుక్రవారం ఆత్మీయ సమ్మేళన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సృజన రాములు, ఉప సర్పంచ్ ఇల్లందుల మంజుల అనిల్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నారం దర్గా చెరువులో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం(షరీఫ్)దర్గా చెరువులో శుక్రవారం గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైందని పర్వతగిరి ఎస్సై వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నారం దర్గా చెరువులో ఒక గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైంది. శరీర రంగు చామనచాయ, ఎత్తు అందజా 5.4, వయసు సుమారు 20 నుండి 25 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. శరీరంపై, నలుపు రంగు పంజాబీ డ్రెస్ వేసుకుని ఉందన్నారు. ఈ మృతదేహానికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలిసినను పర్వతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ 8712685242, సర్కిల్ ఇన్స్పెక్టర్ 8712685241, పర్వతగిరి పోలీస్ స్టేషన్ 87126850288 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

జెఎన్‌టయూ లో సొసైటీ అఫ్ ఫార్మఎడ్యుకేషనల్ అండ్ రీసర్చ్ సంస్థ వారిచే రెండు రోజుల ఇంటర్ నేషనల్ సదస్సు

సదస్సు ను ప్రారంభించిన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ హైదరాబాద్ యూనివర్సిటీ లో నేడు జె ఎన్ టి యూ ఆడిటరియం లో సొసైటీ అఫ్ ఫార్మఎడ్యుకేషనల్ అండ్ రీసర్చ్ సంస్థ వారు ఫార్మసి కాలేజీ సుల్తాన్ పూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల ఇంటర్ నేషనల్ సదస్సు ను యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా రంగాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి, ఎక్కువ అవకాశాలు ఈ రంగం లో రోజు రోజు కు పెరుగుతున్నాయి కూడా మంచి ప్రొఫెషనల్ జాబ్స్ ఇక్కడ ఉన్నంత గా ఏ రంగంలో లెవు మెడికల్, హెల్త్ విషయాలపై న నేడు కొత్త కొత్త పరిశోధన లు రక రక లా మందులు ఉత్పత్తి జరుగుతుంది ఇంకా అనేక పరిశోధనలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి కొత్త ఆవిష్కరణ కు పుష్కల మైన అవకాశం ఉన్న రంగం ఫార్మరంగం అన్నారు. డాక్టర్ రామకృష్ణ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ మాట్లాడు తూ మనం చేస్తున్న పరిశోధన కొత్త మెడిసిన్ కని పెట్టడం వరకు మాత్రమే దాని ప్రయోజనాన్ని ప్రజలకు అందేలా చూడాలి అప్పుడే మన కృషి ఫలించి నట్టు గా మనం సంతోషపడాలి, అలాగే ప్రజల అవసరం తెలుసుకుని కొత్త మందును కూడా మనం రూపాకల్పన చేసి వారికి అందించాలి. అలాగే వాటిని మార్కెట్ లో ఎలా అందుబాటులో ఉండాలి అన్నవిషయం కూడా మనం చూడాలి. అనేక క్లినికల్ ట్రయిల్స్ వేసి పలు మార్లు పరిశీలన చేసి కొత్త మందులు మనం ప్రజల ముందుకు అందించవలసిన భాధ్యత మన అందరి పై ఉన్నది. యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్టర్ డాక్టర్ కే వెంకటేశ్వరావు మాట్లాడు తూ ఫార్మ్ రంగాల్లో వస్తున్న మార్పులు చేస్తున్న అనేక పరిశో ధన ల వల్ల ప్రజల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించవలసిన అవసరం ఉన్నది అన్నారు. డాక్టర్ దినేష్ జస్వల్ మనం తయారు చేసిన పలు రకాల మందులకు వెంటనే పేటెంట్ తీస్కో వడం వల్ల మనం చాలా ప్రయోజనం పొందుతున్నారన్నారు. నేటి సదస్సు కు దేశం నలు మూల ల నుండి 600లకు పైగా ఫార్మరంగంలో అనుభవం ఉన్న వారు స్టూడెంట్స్ పాల్గొన్నారు. హరియనా, మధ్య ప్రదేశ్, ఢిల్లీ గుజరాత్ బీహార్, రాజస్థాన్ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణా పలు రాష్ట్ర లనుండి ఫార్మకంపెనీ వారు సదస్సు లో పాలొగొన్నారు. డాక్టర్ కిరణ్ కుమార్ ఏం ఎస్ ఎన్ ల్యాబ్ హైదరాబాద్ అరబిందో నుండి డాక్టర్ సూపర్ణ దాస్ డాక్టర్ దినేష్ జైస్వాల్ న్యూయర్ నుండి సదస్సు లో వారి వారి పరిశోధన విషయాలు తెలియచేశారు.

ఎన్నికల బరిలో బండ్ల గణేశ్..!

మల్కాజ్ గిరి ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు..

హైదరాబాద్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సినీ నిర్మాత బండ్ల గణేష్ సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నారు. మల్కాజిగిరి టిక్కెట్ కోసం బండ్ల గణేశ్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే మల్కాజిగిరి స్థానం కోసం మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ కూడా దరఖాస్తు చేసుకు న్నారు.అలాగే కాంగ్రెస్ నుంచి చాలామంది ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం నుంచి పోటీ చేయాలని యోచనలో ఉన్నారు. ఆమె తరఫున అనుచరులు గాంధీ భవన్‌లో ఎంపీ టిక్కెట్ కు దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అదే స్థానాన్ని ఆశిస్తున్నారు. ఖమ్మం ఎంపీ సీటు కోసం వీహెచ్ దరఖాస్తు చేశారు. భువనగిరి ఎంపీ స్థానానికి పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి దరఖాస్తు చేశారు. పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, కె.నగేశ్ కూడా ఎంపీ టిక్కెట్ల కోసం దరఖాస్తు చేశారు. నాగర్ కర్నూల్ స్థానాన్ని మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆశిస్తున్నారు. నిజామాబాద్ ఎంపీ సీటు కోసం మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, వరంగల్ టిక్కెట్ కోసం న్యాయవాది చల్లూరి మధు దరఖాస్తు చేసుకున్నారు.

కాంగ్రెస్ కనీసం 40 సీట్లు గెలుస్తుందా.?

మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి

కాంగ్రెస్ కు బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా సవాల్

న్యూఢిల్లీ: బీజేపీని గద్దె దించాలని, ప్రధాని నరేంద్రమోడీకి అధికారాన్ని దూరం చేయాలని ప్రతిపక్షాలు అన్నీ కలిసి 'ఇండియా కూటమి'ని ఏర్పాటు చేశాయి. అయితే, ఇటీవల కాలంలో కూటమిలో విబేధాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కూటమి ఏర్పాట్లలో ముఖ్య భూమిక పోషించిన బీహార్ సీఎం నితీష్ కుమార్ మరోసారి ఎన్డీయే కూటమితో జతకట్టారు. ఇక బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, ఆప్ పార్టీలు కాంగ్రెస్‌తో సీట్లను పంచుకోమని తెగేసి చెప్పాయి. ఇదిలా ఉంటే, తాజాగా బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు విబేధాల తర్వాత ఆమె ఆ పార్టీపై మరింత ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 40 సీట్లు అయినా గెలుచుకుంటుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో బెనర్జీ మాట్లాడుతూ.." కాంగ్రెస్ 300 సీట్లలో 40 సీట్లు గెలుస్తారో లేదో నాకు తెలియదు. ఎందుకు అంత అహంకారం.? మీరు బెంగాల్ వచ్చారు. మనం ఇండియా కూటమిలో ఉన్నాము, కనీసం నాకు చెప్పంది. మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి. మీరు గతంలో గెలిచిన చోట్ల ఓడిపోతారు." అని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఒక్క స్థానం లేదు, రాజస్థాన్‌లో మీరు గెలవలేదు, వెళ్లి ఆ సీట్లు గెలవండి, మీకు ఎంత ధైర్యం ఉందో చూస్తాను, వారణాసి, అలహాబాద్‌లో గెలవాలని, మీకు ఎంత ధైర్యం ఉందో చూస్తాను అని ఆమె సవాల్ విసిరారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గర వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రాజకీయం తీవ్ర కలకలం రేపుతుంది. ఇప్పటికే జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ కాగా, బీహార్‌లో మహాకూటమి ప్రభుత్వం పోయి ఇప్పుడు అక్కడ ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది. ఇక, ఢిల్లీలోనూ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఈడీ మధ్య వార్ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతోంది. అలాగే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పుడు కోల్‌కతాలో నిరసన చేస్తారు.రాష్ట్ర బకాయిలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసినందుకు నిరసనగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిరసన చేపట్టనున్నారు. ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద కేంద్రం బకాయిలను నిలుపుదల చేసింది. దీంతో కేంద్ర సర్కార్ కు వ్యతిరేకంగా ఇవాళ మమతా బెనర్జీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ.. రెడ్ రోడ్ ప్రాంతంలోని మైదానంలో మధ్యాహ్నం 1 గంటలకు నిరసన ప్రారంభమవుతుంది అని చెప్పుకొచ్చారు. మా పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ నిరసనకు నాయకత్వం వహిస్తారు.. అలాగే, ఇతర పార్టీ సీనియర్ నేతలు కూడా హాజరుకానున్నారు అని వెల్లడించారు. అయితే, అంతకుముందు తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎంఎన్ఆర్ఈజీఏ కార్యకర్తల బృందంతో కలిసి న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రదర్శన చేశారు. గత ఏడాది మార్చిలో మమతా బెనర్జీ నేతృత్వంలో ఇదే విధంగా రెండు రోజుల ధర్నా నిర్వహించారు. ఇక, పశ్చిమ బెంగాల్ లో బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభమవుతాయి.. అప్పటి వరకు ఈ నిరసన కొనసాగే అవకాశం ఉందని టీఎంసీ నేతలు తెలిపారు.

మాల్దీవులకు మరో దెబ్బ

22 శాతం సాయాన్ని తగ్గించిన భారత్

న్యూఢిల్లీ: మాల్దీవులు, ఇండియా మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. కొత్తగా ఎన్నికైన ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూ భారతదేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, ప్రో చైనా వైఖరని కనబరుస్తున్నాడు. నిజానికి ఎన్నికైనా ఏ అధ్యక్షుడైనా మొదటగా భారతదేశంలో పర్యటిస్తారు. అయితే, ముయిజ్జూ మాత్రం చైనా పర్యటనకు వెళ్లాడు. భారత ప్రధాని మోడీ లక్షద్వీప్ సందర్శించడంతో ఒక్కసారిగా అక్కడి మంత్రులు ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వివాదం మరింత పెద్దదైంది. ముగ్గురు మంత్రులను ప్రభుత్వం నుంచి సస్పెండ్ చేసినప్పటికీ.. భారత్ ప్రజలు "బాయ్‌కాట్ మాల్దీవ్స్" అంటూ ఆ దేశాన్ని బహిష్కరించారు. గతంలో మాల్దీవులను సందర్శించే టూరిస్టుల్లో మొదటిస్థానంలో ఉండే భారత్, ఇప్పుడు 5వ స్థానానికి పడిపోయింది. దీంతో మాల్దీవులు పీకల్లోతు కష్టాల్లో ఉంది.ఇదిలా ఉంటే మాల్దీవ్స్‌కి ఇండియా మరో షాక్ ఇచ్చింది. గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి మాల్దీవులకు 22 శాతం సాయాన్ని తగ్గించాలని భారత్ ప్రతిపాదించింది. మాల్దీవుల అభివృద్ధికి రూ.600 కోట్లను మాత్రమే కేటాయించారు. 2023-24లో మాల్దీవులకు సహాయంగా రూ.770.90 కోట్లు అందించారు. వాస్తవానికి, 2023 బడ్జెట్‌లో మాల్దీవుల కోసం ప్రభుత్వం మొదట రూ.400 కోట్లు కేటాయించింది. తర్వాత దానిని రూ.770.90 కోట్లకు సవరించింది. భారత్ ఆ దేశానికి రక్షణ, విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌళిక సదుపాయాల వంటి రంగాల్లో సాయం చేస్తోంది. ఒక్క మాల్దీవులకు కాదు, భారత్ విదేశాలకు అందిస్తున్న సాయాన్ని ఈ సారి తగ్గించింది. భారతదేశం 2024-25 కోసం విదేశీ దేశాలకు సహాయంగా రూ. 4883.56 కోట్లు కేటాయించింది, ఇది 2023-24లో బడ్జెట్ చేసిన 5426.78 కోట్ల నుండి తగ్గింది. భూటాన్, నేపాల్ దేశాలకు గ్రాంట్లను పెంచింది. భూటాన్‌కు అభివృద్ధి సహాయం కోసం రూ.2068.56 కోట్లు కేటాయించగా, నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించారు. కేటాయింపులు తగ్గించబడిన ఇతర దేశాలలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ మరియు లాటిన్ అమెరికా దేశాలు ఉన్నాయి. మరోవైపు శ్రీలంక, ఆఫ్రికా దేశాలు, మారిషస్, సీషెల్స్‌లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి.

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్ చేసి గెలుపొందింది

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏ స్థాయికైనా వెళ్లొచ్చు

ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు అన్యాయమని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆరోపిస్తోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఆప్ నిరసనకు పిలుపునిచ్చింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్ చేసి గెలుపొందిందని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఏ స్థాయికైనా వెళ్లొచ్చని ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈ రోజు కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.బీజేపీ వైఖరికి నిరసనగా ఢిల్లీలో బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయానికి ముందు ఆప్ ప్రదర్శన నిర్వహించింది. పోలీసులు భారీగా మోహరించి ఆప్ కార్యకర్తల్ని అడ్డుకున్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ ఓట్లను దొంగలించిందని కేజ్రీవాల్ ఆరోపించారు. మేయర్, సీనియర్ డిప్యూటీ మేయర్ మరియు డిప్యూటీ మేయర్ పదవులకు మంగళవారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్-ఆప్ కూటమిని ఓడించి అన్నింటిని గెలుచుకుంది. గత కొన్నేళ్లుగా బీజేపీ రిగ్గించ్ చేస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి, ఈవీఎం ట్యాంపరింగ్, ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగించడం వంటివి చేస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయని, అయితే వాటికి ఆధారాలు కనుగొనబడలేదని, కానీ చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని కేజ్రీవాల్ అన్నారు. మేయర్ ఎన్నికల్లోనే ఇలాంటి అవకతవకలకు పాల్పడిగే, పార్లమెంట్ ఎన్నికల్లో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడాలని ఆయన కోరారు.

సెంట్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోలన్ జిల్లాలోని బద్దీ ప్రాంతంలో ఫెర్ఫ్యూమ్ ఫ్యాక్టరీలో శుక్రవారం (ఫిబ్రవరి 2) న ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపించంతో భారగా పొగ, మంటలు ఎగిసిపడ్డాయి. ఎన్డీఆర్ ఎఫ్,అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలార్పుతున్నారు. ఈ ప్రమాదంలో 19 మంది గాయాపడ్డారు. ఇప్పటివరకు ప్రమాదం నుంచి 41 మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు.

పేపర్ లీకేజీపై కేంద్రం కొత్త చట్టం

ఫిబ్రవరి 5 పార్లమెంట్ ముందుకు బిల్లు

న్యూఢిల్లీ: పేపర్ లీకేజీల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సోమవారం (ఫిబ్రవరి 5వ తేదీ) నాడు లోక్‌సభలో జాతీయ పబ్లిక్ ఎగ్జామినేషన్ బిల్లును ప్రవేశ పెట్టబోతుంది. ఈ ప్రతిపాదిత చట్టం.. సెంట్రల్ ఏజెన్సీ పోటీ పరీక్షలు, విశ్వవిద్యాలయ పరీక్షలతో సహా వివిధ పరీక్షల సమయంలో సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. దోషులుగా తేలిన వారికి రూ.3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు జరిమానాతో పాటు 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో కూడిన జరిమానాలు అన్ని బిల్లులో ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదిత చట్టంలోని నిబంధనల ప్రకారం ఉన్నత స్థాయి జాతీయ సాంకేతిక కమిటీని ఏర్పాటు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోంది.అయితే, రాజస్థాన్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష, హర్యానాలో గ్రూప్-డీ పోస్టులకు కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీఈటీ), గుజరాత్‌లో జూనియర్ క్లర్క్‌ల రిక్రూట్‌మెంట్ పరీక్ష, బీహార్‌లో కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్ష, తెలంగాణలో గ్రూప్- 1 పరీక్ష (టీఎస్పీఎస్సీ) గత ఏడాది ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో పరీక్షలను రద్దు చేశారు. ఇక, బడ్జెట్ సమావేశాలలోనే పార్లమెంట్ లో ఈ బిల్లును ప్రవేశ పెట్టనున్నారు. ఈ పబ్లిక్ ఎగ్జామినేషన్ బిల్లు చట్టాన్ని రూపొందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం పార్లమెంట్ లో ప్రస్తావించారు.

విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిద్దాం

ఐపీఎస్ ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్: విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మిద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఐపీఎస్? ఆఫీసర్ల గెట్ టు గెదర్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్థికంగా, సామాజికంగా విధ్వంసమైన తెలంగాణను పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందని, ఇందులో పోలీసులు కీలక పాత్ర పోషించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోలీసులపై ప్రభుత్వ పెత్తనం ఉండబోదన్నారని అన్నారు. తాము పాలకులం కాబట్టి, పోలీసులను సబ్‌ఆర్డినేట్లుగా చూసే పద్ధతి తమ ప్రభుత్వంలో ఉండదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఓ అవకాశంగా మాత్రమే ఈ అధికారాన్ని తాము భావిస్తున్నామని, ప్రజలకు సేవ చేయడంలో అందరినీ కలుపుకుపోతామని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పునర్ నిర్మాణంలో పోలీసులు ఇచ్చే సలహాలు, సూచనలను వినమ్రంగా స్వీకరిస్తామని సీఎం అన్నారు.గత పదేండ్ల కాలంలో రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతిన్నదని, ఈ పరిస్థితి నుంచి తెలంగాణను బయటపడేయాల్సిన సమయం వచ్చిందని సీఎం అన్నారు. ఈ పనిలో పోలీస్ ఆఫీసర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని వారికి సూచించారు. యువతీ, యువకులను డ్రగ్స్ వ్యసనం నుంచి బయటపడేయాలన్నారు. రోజురోజుకు సైబర్ క్రైమ్స్ అతిపెద్ద ముప్పుగా పరిణమించాయని, వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఆఫీసర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అందుబాటులో ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలని, అభివృద్ధి చెందిన దేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులపై అధ్యయనం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కష్టపడుతున్నారని సీఎం అభినందించారు. పోలీసుల సమస్యలు తెలుసుకోవడానికి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.

ఫాస్టాగ్ కెవైసి నెలాఖరు వరకు పొడిగింపు

న్యూఢిల్లీ: ఈ - కేవైసీ పూర్తి చేసేందుకు గడువును మరో నెల రోజులు పొడిగిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఔఊంఎ) నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 29 వరకు ఈ పక్రియ పూర్తి చేసేందుకు అనుమతిస్తున్నట్లు తెలిపింది. గడువు తేదీ తర్వాత కేవైసీ చేయని వాటిని డీయాక్టివేట్ చేస్తామని స్పష్టం చేసింది. ఫాస్టాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ (ఔఇ+అ) వెబ్‌సైట్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చని తెలిపింది. అంతకుముందు జనవరి 31 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే.

నాసిక్‌లోని ఓ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

పెద్ద ఎత్తున ఎగిసిపడ్డ మంటలు

నాసిక్ : మహారాష్ట్రలోని నాసిక్‌లో ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. ముసల్గావ్ సిన్నార్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న ఆదిమా ఆర్గానిక్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో మొత్తం 12 మంది ఉద్యోగులు పనిలో ఉన్నారు. అదృష్టవశాత్తు ఫ్యాక్టరీలోని కార్మికులకు ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది.